


సమాజ హితం – మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 201 పేజీలు : 12, వెల రూ. 5/- శనివారం, సెప్టెంబరు 12, 2026

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD. CIRCULATED BY : RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD, CHITTOOR, VISAKHAPATNAM, SRIKAKULAM, ELURU, ONGOLE, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL, KADAPA

# విద్యా సంస్కరణలే లక్ష్యం

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో అక్రమాలకు అడ్డుకట్ట

- పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణకు ఆస్కారం లేదని స్పష్టీకరణ
- ప్రభుత్వ బడుల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్యపై వివరాలు
- విద్యార్థుల భవిష్యత్తే కేంద్రంగా సంస్కరణలు
- నైపుణ్య శిక్షణతో ఉద్యోగ అవకాశాలపై దృష్టి
- అసెంబ్లీలో విద్యారంగంపై సుదీర్ఘ చర్చలో సీఎం రేవంత్



హైదరాబాద్: తెలంగాణ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణలను రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవద్దని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తామని, అయితే నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలకు ప్రభుత్వ నిధులు విడుదల చేయబోమని తెలిపారు. శుక్రవారం రాత్రి శాసనసభలో విద్యారంగంపై జరిగిన విస్తృత చర్చలో ముఖ్యమంత్రి మూడు గంటలకు పైగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తమ ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన కళాశాలలపై విజిలెన్స్ విచారణ జరిగినా చర్యలు తీసుకోలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నివేదికపై వివరాలు సేకరించి విచారణకు ఆదేశించామని చెప్పారు. ఆ నివేదికను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే విద్యార్థుల పేరుతో నిధులు పొందుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే కళాశాలలపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొన్ని విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూనే ప్రభుత్వ రీయింబర్స్‌మెంట్ పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి వ్యవహారాలపై పరిశీలన జరిపి తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏటా ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం సుమారు రూ.2,400 కోట్లు అవసరమవుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.5,435 కోట్ల బకాయిలు ఉన్నాయని, అందులో రూ.1,410 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. తమ హయాంలో ఏర్పడిన బకాయిల్లో రూ.1,465 కోట్లు చెల్లించామని, ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే రూ.612 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు.

### ప్రభుత్వ బడులకు ఆదరణ

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచుతున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు తక్కువ సమయంలో 10,600 పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. తెలంగాణలో ఒక ఉపాధ్యాయుడికి సగటున

(మిగతా 2వ పేజీలో)



## పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు..

### అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం

- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో–ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరిపాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున

(మిగతా 2వ పేజీలో)



## సీఎం సోదరుల భూ కుంభకోణాన్ని బయటపెట్టినందుకే సురేఖపై వేటు

### కొండా సురేఖ తొలగింపుపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

### కాంగ్రెస్ హయాంలో దేశంలోనే ఐ అతిపెద్ద భూ కబ్జా జరుగుతోంది: కేటీఆర్

హైదరాబాద్ : రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడం వెనుక భారీ భూ కుంభకోణం దాగి ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులకు సంబంధించిన భూ అక్రమాలను కొండా సురేఖ కుమార్తె వెలుగులోకి తీసుకువచ్చినందుకే ఆమెపై వేటు పడిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో దేశంలోనే అతిపెద్ద భూ కబ్జా పర్వం కొనసాగుతోందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో '22ఏ' నిషేధిత భూముల బాధితులతో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మంచిర్యాలలో మొదలైన ఈ భూ కుంభకోణం వ్యవహారం ముదరడంతో, దానిని కప్పిపుచ్చేందుకు

(మిగతా 2వ పేజీలో)



### ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు: హైదరాబాద్‌లో 13 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు

- వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు
- సెప్టెంబర్ 12 నుంచి 24వ తేదీ వరకు ఆంక్షలు అమలు
- ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు మళ్లింపులు
- భక్తుల వాహనాల కోసం ఐ ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు



### మూసీ ప్రాజెక్టుకు ఎన్జీటీలో ఎదురుదెబ్బ.. తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు

- మూసీ ప్రాజెక్టుపై ఎన్జీటీలో కొత్త పిటిషన్
- తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ
- పర్యావరణ అనుమతులపై రిటైర్డ్ ఇంజినీర్ల అభ్యంతరాలు
- 55 కి.మీ.లో 20 కి.మీ. అధ్యయనంపై ప్రశ్నలు
- ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మాణాలపై అభ్యంతరం

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

- ప్రజారోగ్యం దృష్ట్యా సర్కార్ కీలక నిర్ణయం
- తయారీ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధింపు
- సెప్టెంబర్ 10 నుంచి అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు



### 22ఏ అనేది పొరపాటు కాదు..

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్‌రావు

- రేవంత్ భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారన్న హరీశ్
- మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- సామాన్యుల ఆస్తులను 22ఏ నుంచి తొలగించాలన్న హరీశ్



హైదరాబాద్: తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు

(మిగతా 2వ పేజీలో)



## ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం: ప్రధాని మోదీ

- ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత ముఖ్యం
- సముద్ర వాణిజ్యానికి పెరుగుతున్న అంతరాయాలపై ప్రధాని మోదీ ఆందోళన
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పెరిగిందన్న ప్రధాని
- బ్రిక్స్ దేశాల మధ్య పెట్టుబడులు, భాగస్వామ్యం పెరగాలని పిలుపు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్) ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన

(మిగతా 2వ పేజీలో)

## బొల్లారం ఆర్మీ వెపన్స్ చోరీపై దర్యాప్తు వేగం

- హవాల్దార్ మల్లేశ్ సోషల్ మీడియాపై పోలీసుల దృష్టి
- పాక్ ఆయుధ డీలర్‌ను మల్లేశ్ ఫాలో అయినట్లు గుర్తింపు
- డీలర్ ఖాతాలో ఏకే-47, షాట్‌గన్ వీడియోలు
- ఆయుధాల విక్రయ కోణంలోనూ దర్యాప్తు



హైదరాబాద్: తెలంగాణ బొల్లారం మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ వెపన్స్ చోరీ కేసులో దర్యాప్తు కొలిక్కి వస్తున్న కొద్దీ కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న హవాల్దార్ మల్లేశ్‌కు పాకిస్థాన్‌కు చెందిన ఆయుధ డీలర్లతో సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో

(మిగతా 2వ పేజీలో)

# విద్యా సంస్కరణలే లక్ష్యం



17 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 7,858 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని పేర్కొన్నారు. రాబోయే తరాల అవసరాలకు అనుగుణంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో గత రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 87 వేల మేర పెరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యా పనితీరు సూచికల్లో తెలంగాణ స్థానం 31 నుంచి 18కు మెరుగుపడిందని, సాధన సర్వేలో 36 నుంచి 26వ స్థానానికి చేరిందని వివరించారు. పేద కుటుంబాలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు పంపిస్తున్నాయన్న అంశంపై ప్రభుత్వం అధ్యయనం చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. చిన్న వయసులోనే విద్య అందించడం, ఇంగ్లిషు భాషపై ఆసక్తి ఇందుకు ప్రధాన కారణాలని చెప్పారు. ఈ నేపథ్యంలో 4,100కు పైగా పాఠశాలల్లో సుమారు 64 వేల మంది పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు. పిల్లల పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అల్పాహారం, మధ్యాహ్న భోజనం కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. పిల్లల పోషకాహారం కోసం ఈ ఏడాది రూ.927.39 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంపై జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదన్నారు. అధునాతన సాంకేతిక శిక్షణ కేంద్రాల విధానం విజయవంతం కావడంతో అదే తరహా శిక్షణను పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ అందించాలని నిర్ణయించామని తెలిపారు. యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం పరిధిలోకి వస్తే విద్యార్థులకు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ లభిస్తుందని, ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని వివరించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రతపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుత సిబ్బందిని కొనసాగిస్తామని, విద్యార్థులపై అదనపు ఫీజుల భారం ఉండదని స్పష్టం చేశారు. ఈ అంశంపై విద్యార్థులు, అధ్యాపకులకు ఉన్న సందేహాలను పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైతే జీవో 97లో సవరణలు చేస్తామని చెప్పారు. అధునాతన సాంకేతిక కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం 282 ఎకరాల రెవెన్యూ భూములను బదిలీ చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ.46 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడమే ఈ కేంద్రాల ఉద్దేశమన్నారు. విద్యతో పాటు ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచస్థాయి విద్యా సంస్థలను తెలంగాణకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలను పెంచి రాష్ట్రాన్ని ఉన్నత విద్యకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. విద్యార్థులకు దేశంలోనే ప్రపంచస్థాయి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై విమర్శలు ఉండటం సహజమేనని, అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చర్చ జరగాలని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే విద్యార్థుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యా రంగంలో తీసుకునే నిర్ణయాల ప్రభావం ఒక్క ప్రభుత్వ కాలానికే పరిమితం కాదని, భవిష్యత్ తరాలపై ఉంటుందని పేర్కొన్నారు. లిలితెలంగాణ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన నైపుణ్యాలు, విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. లిలి

## మూసీ ప్రాజెక్టుకు ఎన్జీటీలో ఎదురుదెబ్బ.. తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ చేపట్టిన ట్రిబ్యునల్ తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించి పర్యావరణ నిబంధనలు, అనుమతుల్లో లోపాలు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్లు ఉంటే.. కేవలం 20 కిలోమీటర్ల మేర మాత్రమే అధ్యయనం చేశారని పేర్కొన్నారు. ఇదే ప్రాంతంలో మృగవాణి జాతీయ పార్కు కూడా ఉందని తెలిపారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరిసరాల్లో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపైనా రిటైర్డ్ ఇంజినీర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వాణిజ్య సముదాయాల ఏర్పాటుపైనా అభ్యంతరాలు లేవనెత్తారు. ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పిటిషనర్లు వాదించారు. పిటిషన్‌ను పరిశీలించిన ఎన్జీటీ.. ప్రతివాదిగా ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన వివరాలను ట్రిబ్యునల్‌కు సమర్పించాలని ఆదేశించింది. ఈ అంశంపై ప్రభుత్వం తన వాదనను కూడా వెల్లడించాల్సి ఉంది. మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ ఎన్జీటీలో న్యాయపరమైన వివాదం కొనసాగింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఎన్జీటీ కొట్టివేసింది. ఇప్పుడు మరో పిటిషన్ దాఖలు కావడంతో



ఈ వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. రిటైర్డ్ ఇంజినీర్లు దాఖలు చేసిన అప్పీల్‌పై తదుపరి విచారణను ఎన్జీటీ అక్టోబర్ 16కు వాయిదా వేసింది. ఆ విచారణలో పిటిషనర్లు లేవనెత్తిన పర్యావరణ అభ్యంతరాలు, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించే వివరణలు కీలకం కానున్నాయి. ఇప్పటికే మూసీ ప్రక్షాళనను ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఎన్జీటీలో తాజా పరిణామం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు: హైదరాబాద్‌లో 13 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

**వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు**

**సెప్టెంబర్ 12 నుంచి 24వ తేదీ వరకు ఆంక్షలు అమలు**

**ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు మళ్లింపులు**

**భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు**

**ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని నగర పోలీసుల సూచన**



హైదరాబాద్ : హైదరాబాద్‌లో వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు కీలక ప్రకటన విడుదల చేశారు. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 12 నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 13 రోజుల పాటు రోజూ ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీని బట్టి రాత్రి వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని స్పష్టం చేశారు.

**ప్రధాన మళ్లింపులు ఇవే:**

పోలీసులు ప్రకటన ప్రకారం, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బడా గణేష్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ మీదుగా మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలు సచివాలయం ఎక్స్ రోడ్ మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. అదేవిధంగా, నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను సచివాలయం జంక్షన్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా అనుమతిస్తారు. నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వచ్చే వాహనాలను పాత సైఫాబాద్ పీఎస్ జంక్షన్ మీదుగా మళ్లిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**భక్తులకు పార్కింగ్ సౌకర్యాలు:**

గణపతి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను కేటాయించారు. రేస్ కోర్స్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్, ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్ఎండీఏ పార్కింగ్ స్థలం, ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలను పార్క్ చేసుకోవచ్చు. ఖైరతాబాద్ జంక్షన్ నుంచి వచ్చే భక్తుల కోసం విశ్వేశ్వరయ్య భవన్‌లో పార్కింగ్ ఏర్పాటు చేశారు. వాహనదారులు రద్దీగా ఉండే మార్గాలకు బదులుగా ప్రత్యామ్నాయ రహదారులను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. అత్యవసర సహాయం కోసం 90102 03626 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## పశ్చిమ బెంగాల్ బొగ్గు కుంభకోణంలో ఈడీ మెరుపు దాడులు.. హైదరాబాద్ ఏఎంఆర్ సంస్థ కార్యాలయాల్లో సోదాలు

### బొగ్గు కుంభకోణం, అక్రమ నిధుల మళ్లింపు కేసులో ఈడీ సోదాలు

**హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, కోల్‌కతా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోని పలు ప్రదేశాల్లో ఏకకాలంలో తనిఖీలు**

**ఐదేళ్లలో బొగ్గు సిండికేట్ రూ. 650 కోట్లకు పైగా ఆర్జించిందని ఆరోపణలు**

పశ్చిమ బెంగాల్‌లో కలకలం రేపిన భారీ బొగ్గు కుంభకోణం, అక్రమ నిధుల మళ్లింపు కేసుకు సంబంధించి ఈడీ అధికారులు దేశవ్యాప్తంగా ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ప్రముఖ ఏఎంఆర్ గ్రూప్ సంస్థ కార్యాలయాలు, దానికి సంబంధించిన కీలక వ్యక్తుల నివాసాలలో ఈడీ అధికారులు మెరుపు తనిఖీలు నిర్వహించడం రాజకీయ, వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, కోల్‌కతా, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోని పలు ప్రదేశాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. బొగ్గు గనుల మైనింగ్, ప్రాజెక్టులు, నిధుల మళ్లింపు కోణంలో కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఝార్ఖండ్ నుండి పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్-అసన్సోల్ ప్రాంతానికి అక్రమంగా బొగ్గును తరలిస్తూ, డెలివరీ ఆర్డర్ హోల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్ల నుండి గుండా టాక్స్, రంగదారి పన్నుల పేరుతో బొగ్గు సిండికేట్ గత ఐదేళ్లలో ఏకంగా రూ.650 కోట్లకు పైగా 'ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్' (నేరపూరిత రాబడి) ఆర్జించిందని ఈడీ ప్రాథమికంగా నిర్ధారించింది. పశ్చిమ బెంగాల్ అక్రమ కోల్ మైనింగ్ వ్యవహారంలో ప్రత్యేక కోర్టులో ఈడీ ఇప్పటికే ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ప్రధానంగా అరెస్టయిన చిన్మయ్ మోండల్, కిరణ్ ఖాన్‌లతో పాటు మరో ముగ్గురి పేర్లను అందులో చేర్చారు. అక్రమ రవాణా నిరాటంకంగా సాగేందుకు స్థానిక రాజకీయ ప్రముఖులు, కొందరు ప్రభుత్వ అధికారులకు భారీగా లంచాలు చెల్లించినట్లు విచారణలో తేలింది.

## ఓటర్ల జాబితా సవరణ: సమంత, విజయ్ దేవరకొండ, వీవీఎస్ లక్ష్మణ్ సహా ప్రముఖులకు నోటీసులు

**ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా పలువురు ప్రముఖులకు ఈసీ నోటీసులు**

**హైదరాబాద్‌లో సమంత, విజయ్ దేవరకొండ, మహేశ్ బాబు, రాజమౌళి తదితరులు**

**పేర్లలో తప్పులు, పాత రికార్డులతో వివరాలు సరిపోలకపోవడమే కారణం**

**ఇది కేవలం పరిశీలనకేనని, ఓటు హక్కు రద్దు కాదని అధికారుల స్పష్టత**

హైదరాబాద్ : కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు సినీ, క్రీడా రంగాల ప్రముఖులకు నోటీసులు జారీ అయినట్లు తెలుస్తోంది. వీరిలో హీరోయిన్ సమంత, హీరో విజయ్ దేవరకొండ, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ వంటి వారు ఉన్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాలోని వివరాల పరిశీలన నిమిత్తమే ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ జాబితాలో నటుడు మహేశ్ బాబు, ఆయన భార్య నమ్రత, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, నటుడు వెంకటేశ్, ఆయన కుమార్తెలు, నటుడు ఆనంద్ దేవరకొండలతో పాటు క్రీడాకారులు సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్, పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నట్లు సమాచారం. ఫార్మా దిగ్గజం మురళీ కృష్ణ ప్రసాద్ దివి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఓటర్ల పేర్లు లేదా వారి తల్లిదండ్రుల పేర్లలో వ్యత్యాసాలు ఉండటం, పాత రికార్డులతో ప్రస్తుత వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాలతో ఈ నోటీసులు పంపినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో నిర్దిష్టమైన కారణం ఏదీ పేర్కొనలేదని కూడా వార్తలు వస్తున్నాయి. నోటీసులు అందుకున్న వారు నేరుగా హాజరై తమ వివరాలను సరిచూసుకోవచ్చని లేదా అవసరమైన పత్రాలను సమర్పించి పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో తమ తరఫున ప్రతినిధులను పంపేందుకు కూడా అవకాశం కల్పించారు. అయితే, నోటీసు జారీ అయినంత మాత్రాన ఓటు హక్కు రద్దయినట్లు కాదని, ఇది కేవలం ధ్రువీకరణ ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ దేశవ్యాప్తంగా సాగుతోంది. కర్ణాటకలోనూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని, జెరోధా వ్యవస్థాపకులు నితిన్, నిఖిల్ కామత్‌లకు కూడా ఇటువంటి నోటీసులే అందాయి.

## సీఎం సోదరుల భూ కుంభకోణాన్ని బయటపెట్టినందుకే సురేఖపై వేటు



కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 16 లక్షల ఎకరాలుగా ఉన్న 22ఏ నిషేధిత భూముల జాబితా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా కోటి 16 లక్షల ఎకరాలకు పెరిగిందని కేటీఆర్ వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న భూదందాకు ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఒక మంత్రి కుమార్తె ప్రభుత్వంలోని అవినీతిని ప్రశ్నిస్తే, ఏకంగా ఆ మంత్రినే పదవి నుంచి తొలగించడం దారుణమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ ఉదంతం కాంగ్రెస్ పాలనలో పారదర్శకత ఎంతలా లోపించిందో తేటతెల్లం చేస్తోందని ఆయన విమర్శించారు.

## పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు..

రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు 'తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026'ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను నామినేటెడ్ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సామాజిక వివక్ష, వెలికి గురవుతున్న ట్రాన్స్‌జెండర్లను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంతో పాటు, ప్రజా జీవితంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు బీజేపీ, సీపీఐ సహా ఇతర పక్షాల సభ్యులు మద్దతు ప్రకటించగా, అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

## 22ఏ అనేది పొరపాటు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం: హరీశ్‌రావు



'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం: ప్రధాని మోదీ

'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్'లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం దినదినాభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను బ్రిక్స్ దేశాలు కలిగి ఉన్నాయని వివరించారు. ప్రపంచ జీడీపీ సుమారు 2.5 రెట్లు వృద్ధి చెందగా, బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 4.5 రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచ సగటు వృద్ధి కన్నా దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. బ్రిక్స్ దేశాలు సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారుతున్నాయని ప్రధాని ప్రశంసించారు. ఈ ఆర్థిక శక్తిని ప్రపంచానికి మేలు చేకూర్చే ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బ్రిక్స్ సభ్య దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లలో ఇదే అతిపెద్దదని, దీనికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.

## బొల్లారం ఆర్మీ వెపన్స్ చోరీపై దర్యాప్తు వేగం

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశ్ సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించిన అధికారులకు పలు అనుమానాస్పద అంశాలు కనిపించినట్లు సమాచారం. అతడు ఇన్‌స్టాగ్రామ్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఓ ఆయుధ డీలర్‌ను ఫాలో అవుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. సదరు పాక్ డీలర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వివిధ రకాల షాట్‌గన్స్, ఏకే-47 తుపాకులకు సంబంధించిన వీడియోలను పోస్టు చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించినట్లు సమాచారం. దీంతో మల్లేశ్ ఆ ఖాతాను ఎందుకు ఫాలో అయ్యాడు? అతడికి ఆ డీలర్‌తో ఏమైనా ప్రత్యక్ష సంబంధాలున్నాయా? అనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. దొంగిలించిన సైనిక ఆయుధాలను విదేశీ ఆయుధ డీలర్లకు లేదా అక్రమ ఆయుధ ముఠాలకు విక్రయించాలనే ఉద్దేశంతోనే మల్లేశ్ చోరీకి పాల్పడ్డాడా? అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. అయితే పాక్ డీలర్‌తో మల్లేశ్‌కు వాస్తవంగా సంబంధాలు ఉన్నాయా? అన్నది ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. మల్లేశ్ ఉపయోగించిన సోషల్ మీడియా ఖాతాలన్నింటినీ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. డిజిటల్ ఆధారాలు, ఆన్‌లైన్ పరిచయాలు, ఇతర కార్యకలాపాలను విశ్లేషిస్తున్నారు. దేశ భద్రతకు సంబంధించిన వ్యవహారం కావడంతో ఆయుధాల చోరీ వెనుక మరెవరైనా ఉన్నారా? ఏదైనా పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందా? అనే అంశాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 'అనలాగ్' (కృత్రిమ) పన్నీర్‌పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం ఏడాది పాటు అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పన్నీర్ పేరిట విక్రయిస్తున్న నాణ్యత లేని, కల్తీ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో ఈ కఠిన చర్యలు చేపట్టింది. పన్నీర్ పేరుతో చలామణి అవుతున్న డైరీయేతర, కృత్రిమ ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, రవాణా, పంపిణీ మరియు విక్రయాలపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఆహార భద్రతా విభాగం (టీజీ సేఫ్) ఉత్తర్వులు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 10వ తేదీ నుంచి ఈ ఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 30(2)(ఖ) ప్రకారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులతో రాష్ట్రంలో కల్తీ పన్నీర్ తయారీ, విక్రయాలకు అడ్డుకట్ట పడనుంది.



## పశ్చిమాసియాలో యుద్ధం.. ప్రపంచానికి మంటలు

తుపాకీ కాల్పులు అక్కడ.. ప్రభావం మన ఇంటి వంటగదిలో

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తత మరోసారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్ద హెచ్చరికగా మారింది. ఇరాన్, గల్ఫ్ దేశాలు, హౌతీ దాడులు, సముద్ర రవాణా మార్గాలపై ముప్పు.. ఇవన్నీ కలిసి ఇప్పటికే చమురు మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తాజా పరిణామాల్లో చమురు ధర బ్యారెల్‌కు 108 డాలర్ల స్థాయికి చేరినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. హోర్ముజ్ జలసంధి, బాబ్ ఎల్ మందెబ్ వంటి కీలక సముద్ర మార్గాల భద్రతపై ఆందోళనలు పెరిగాయి.

**ఇది పశ్చిమాసియా సమస్య మాత్రమే కాదు.**

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రతి దేశాన్ని తాకే సమస్య.**

**చమురు ధర పెరిగితే ఏం జరుగుతుంది?**

చమురు ధర పెరిగితే మొదట పెట్రోల్, డీజిల్ ధరలపై ఒత్తిడి వస్తుంది. అక్కడి నుంచి రవాణా ఖర్చు పెరుగుతుంది. రవాణా ఖర్చు పెరిగితే కూరగాయలు, ఆహార పదార్థాలు, పారిశ్రామిక ఉత్పత్తులు, నిర్మాణ సామగ్రి వంటి అనేక వస్తువుల ధరలు ప్రభావితమవుతాయి. అంటే యుద్ధం వేల కిలోమీటర్ల దూరంలో జరిగినా దాని ప్రభావం మన ఇంటి ఖర్చుపై పడవచ్చు.

**ఇది ప్రపంచీకరణకు మరో ముఖం.**

ఒక దేశంలో జరిగే యుద్ధం మరొక దేశంలో ఇంధన ధరలను ప్రభావితం చేస్తుంది. సముద్ర మార్గం ప్రమాదంలో పడితే మూడో దేశంలో దిగుమతి ఖర్చు పెరుగుతుంది. అక్కడి నుంచి ద్రవ్యోల్బణం పెరుగుతుంది.

**సముద్ర మార్గాల భద్రత**

ప్రపంచ వాణిజ్యంలో సముద్ర రవాణా కీలకం. చమురు, వాయువు మాత్రమే కాదు.. ఎలక్ట్రానిక్స్, యంత్రాలు, ఆహార పదార్థాలు, ముడిసరుకు వంటి అనేక వస్తువులు సముద్ర మార్గాల ద్వారానే రవాణా అవుతాయి. హోర్ముజ్ జలసంధి వంటి మార్గాల్లో అస్థిరత పెరిగితే ప్రపంచ సరఫరా గొలుసుపై ప్రభావం తప్పదు. ఇప్పటికే సౌదీ అరేబియా కీలక చమురు పైప్‌లైన్‌ను మూసివేసినట్లు, హౌతీలు యెమెన్ సమీపంలోని మయూన్ ద్వీపంపై ఆధిపత్యం సాధించినట్లు తాజా వార్తలు చెబుతున్నాయి. ఈ పరిణామాలు ప్రాంతీయ సంక్షోభాన్ని మరింత క్లిష్టం చేస్తున్నాయి.

**భారతదేశానికి సవాలు**

భారత్ వంటి భారీ ఇంధన అవసరాలున్న దేశానికి పశ్చిమాసియా పరిణామాలు ప్రత్యేకంగా ముఖ్యమైనవి. ఒకవైపు ఇంధన భద్రతను కాపాడుకోవాలి. మరోవైపు వివిధ దేశాలతో దౌత్య సంబంధాలను సమతుల్యం చేయాలి. ఇదే సమయంలో దేశీయంగా ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచాలి. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ రష్యాతో సంబంధాలను కొనసాగించడం, పశ్చిమ దేశాలతో సంబంధాలను కొనసాగించడం, ఇరాన్‌తోనూ సంభాషణ కొనసాగించడం.. ఇవన్నీ ఒకేసారి నిర్వహించాల్సి వస్తోంది. బ్రిక్స్ సమావేశానికి ముందు ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ కావడం, భారత్--రష్యా వాణిజ్యాన్ని 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంపై చర్చ జరగడం కూడా ఈ వ్యూహాత్మక సమతుల్యతకు ఉదాహరణ.

# ఓటు విలువను కాపాడాలి



భారత ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణాధారం. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడిపోతారు అన్నది ఒక అంశం. కానీ అంతకంటే ముఖ్యమైనది ఎన్నికలపై ప్రజలకు నమ్మకం ఉండటం.

**ఆ నమ్మకానికి మొదటి మెట్టు ఓటరు జాబితా.**

ఒక అర్హుడైన పౌరుడి పేరు జాబితాలో ఉండాలి. మరణించిన వ్యక్తి పేరు ఉండకూడదు. ఒకే వ్యక్తికి అనేక చోట్ల పేర్లు ఉండకూడదు. వలస వెళ్లిన వారి వివరాలు సక్రమంగా నవీకరించాలి. చిరునామా మారిన వారికి మార్పు అవకాశం ఉండాలి. ఈ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా సాగాలి. ప్రస్తుతం దేశంలోని పలు ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**అనుమానం కూడా ప్రమాదమే**

ఎన్నికల ప్రక్రియలో వాస్తవ అవకతవక ఎంత ప్రమాదకరమో, అవకతవక జరిగిందనే నిరాధార అనుమానం వ్యాప్తి చెందడం కూడా అంతే ప్రమాదకరం.

ఎందుకంటే ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో కొనసాగదు. ఎన్నికల ఫలితాలను ప్రజలు అంగీకరించేందుకు వ్యవస్థపై నమ్మకం ఉండాలి. ఒక పార్టీ ఓడిపోయినప్పుడు ఓటరు జాబితాను నిందించడం ఎంత తప్పో, ఓటరు జాబితాపై వచ్చిన ప్రతి ప్రశ్నను రాజకీయ కుట్రగా కొట్టిపారేయడం కూడా అంతే తప్పు.

**ప్రశ్న ఉంటే దానికి సమాధానం ఇవ్వాలి.**

**సాంకేతికతతో పాటు మానవ పర్యవేక్షణ**

దేశంలో డిజిటల్ సాంకేతికత విస్తరించింది. ఓటర్ల సమాచారాన్ని నిర్వహించడంలోనూ సాంకేతికత కీలకంగా మారింది. అయితే సాంకేతిక వ్యవస్థ ఉన్నంత మాత్రాన తప్పులు జరగవని అనుకోవడం సరికాదు. పేర్లలో అక్షర దోషాలు, చిరునామా మార్పులు, ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు, వలసలు, మరణించిన వారి వివరాలు వంటి అంశాలను మానవ పర్యవేక్షణతోనూ పరిశీలించాలి. అదే సమయంలో ప్రతి పౌరుడికీ తన పేరు ఉందో లేదో తెలుసుకునే అవకాశం కల్పించాలి. తప్పు ఉంటే సరిచేసుకునే ప్రక్రియ సులభంగా ఉండాలి.

**రాజకీయ పార్టీల బాధ్యత**

ఓటరు జాబితా సవరణను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. అధికార పార్టీ అయినా, ప్రతిపక్షం అయినా ఇదే ప్రమాణం వర్తించాలి. ఓటరు జాబితాలో అవకతవకలు ఉన్నాయని ఎవరైనా ఆరోపిస్తే ఆధారాలు సమర్పించాలి. సంబంధిత అధికార సంస్థ దర్యాప్తు చేయాలి. నిజమైతే చర్యలు తీసుకోవాలి. తప్పు ఆరోపణ అయితే ప్రజలకు వాస్తవాలను వివరించాలి. అదే ప్రజాస్వామ్య పద్ధతి.

**ఒక్క ఓటు.. ఒక పౌరుడి స్వరం**

భారతదేశంలో ఓటు అనేది కేవలం ఎన్నికల రోజున బటన్ నొక్కడం కాదు. అది ఒక పౌరుడి రాజకీయ స్వరం. పేదవాడి ఓటు, కోటీశ్వరుడి ఓటు సమానమే. గ్రామీణ ప్రాంత ఓటు, మహానగర ఓటు సమానమే. అధికార పార్టీ మద్దతుదారుడి ఓటు, ప్రతిపక్ష మద్దతుదారుడి ఓటు సమానమే. అందుకే ఓటరు జాబితాలో ఒక్క అర్హుడి పేరు అన్యాయంగా తొలగినా అది చిన్న విషయం కాదు.

ఎన్నికల సంఘంపై నమ్మకం నిలబడాలంటే పారదర్శకతే ఉత్తమ రక్షణ. ప్రతి సవరణకు స్పష్టమైన కారణం ఉండాలి. ప్రతి అభ్యంతరానికి పరిష్కార మార్గం ఉండాలి. ప్రతి రాజకీయ ఆరోపణకు ఆధారాలతో సమాధానం ఉండాలి.

**ఎన్నికల్లో ఎవరు గెలిచారన్నది తర్వాతి విషయం. ముందుగా గెలవాల్సింది ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకం.**



-గుర్రం పాపిరెడ్డి
ఎడిటర్

# మూసీకి కొత్త రూపం .. కానీ ప్రకృతిని కోల్పోయి కాదు



హైదరాబాద్ నగర చరిత్రలో మూసీ నదికి ప్రత్యేక స్థానం ఉంది. ఒకప్పుడు నగర జీవనంతో మమేకమైన ఈ నది.. కాలక్రమంలో మురుగునీటి ప్రవాహంగా మారింది. ఇప్పుడు దాన్ని పునరుజ్జీవింపజేసి హైదరాబాద్‌కు కొత్త రూపం ఇవ్వాలన్న లక్ష్యంతో భారీ ప్రణాళికలు ముందుకు సాగుతున్నాయి. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి సంస్థ 55 కిలోమీటర్ల నది పరివాహక ప్రాంతాన్ని పునరుజ్జీవింపజేసే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు అధికారికంగా పేర్కొంటోంది. ఇది అవసరమైన పని... కానీ ఎలా చేయాలి? అన్నదే అసలు ప్రశ్న. నదిని అందంగా చేయడమే పునరుజ్జీవనం కాదు. ఒక నది ఒడ్డున పార్కులు, రహదారులు, నడక మార్గాలు, దీపాలు ఏర్పాటు చేస్తే అది నదీ పునరుజ్జీవనం కాదు. నదిలోకి మురుగునీరు వెళ్లకుండా చూడాలి. నది సహజ ప్రవాహాన్ని కాపాడాలి. వరదనీటికి మార్గం ఉండాలి. నది పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను నియంత్రించాలి. భూగర్భజలాలను రక్షించాలి. నది చుట్టూ జీవ వైవిధ్యాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే అది నిజమైన పునరుజ్జీవనం.

**కాలుష్యంపై ముందుగా దృష్టి**

ఇటీవల జాతీయ హరిత ట్రైబ్యునల్‌కు సమర్పించిన నివేదికలో మూసీ, హుస్సేన్‌సాగర్‌లోకి వెళ్లే శుద్ధి కేంద్రాల నుంచి కాలుష్య ప్రమాణాల ఉల్లంఘనలు జరిగినట్లు ప్రస్తావించడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి పరిస్థితిలో నది ఒడ్డున భారీ నిర్మాణాలు చేయడం కంటే ముందుగా నదిలోకి చేరే మురుగునీటిని పూర్తిగా నియంత్రించాలి. లేకపోతే ఒకవైపు నదిని అలంకరిస్తూ.. మరోవైపు నదిలోకి కాలుష్యాన్ని పంపే విచిత్ర పరిస్థితి ఏర్పడుతుంది.

అభివృద్ధి.. కానీ ప్రజలతో కలిసి మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజల జీవితం కూడా ఈ ప్రాజెక్టుతో ముడిపడి ఉంది. అభివృద్ధి పేరుతో ఇళ్లను కోల్పోయే కుటుంబాల పునరావాసం, జీవనోపాధి, సామాజిక సంబంధాలు వంటి అంశాలను కేవలం గణాంకాలుగా చూడకూడదు.

**ప్రతి ఇల్లు వెనుక ఒక కుటుంబం ఉంటుంది.ప్రతి కుటుంబం వెనుక ఒక జీవన కథ ఉంటుంది.**

అందుకే పునరావాస విధానం పారదర్శకంగా ఉండాలి. ప్రభావిత ప్రజలతో చర్చలు జరగాలి. పరిహారం, ప్రత్యామ్నాయ నివాసం, ఉపాధి అవకాశాలపై స్పష్టమైన హామీ ఉండాలి. మూసీ ప్రాజెక్టుపై పర్యావరణ అనుమతులు, వరద ముప్పు, పర్యావరణ ప్రభావ అంచనాలపై పౌర సమాజ సంస్థలు ప్రశ్నలు లేవనెత్తాయి.

# పరస్పర ఆరోపణలు రావడం ఆందోళనకరం



తెలంగాణ రాజకీయాలు మరోసారి తీవ్ర వాగ్వాదాల దశకు చేరాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి మధ్య రాజకీయ పోరు అసెంబ్లీ వేదికగా కూడా తీవ్ర రూపం దాల్చుతోంది. ఇటీవల దళిత నిరసనకు సంబంధించిన 'శుద్ధి' వివాదం నేపథ్యంలో శాసనసభలో వరుసగా మూడు రోజుల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, 21 మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల సస్పెన్షన్ వరకు పరిణామాలు వెళ్లడం రాజకీయ వాతావరణం ఎంతగా వేడెక్కిందో చెబుతోంది. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య ఘర్షణ తప్పనిసరిగా చెడు కాదు. వాస్తవానికి ప్రతిపక్షం ప్రశ్నించాలి. ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అధికార పక్షం తన విధానాలను సమర్థించుకోవాలి. ప్రతిపక్షం లోపాలను ఎత్తిచూపాలి. ఈ పరస్పర చర్చ ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

**కానీ సమస్య ఎక్కడ వస్తుందంటే.. వాదన విధానాలపై కాకుండా వ్యక్తులపైకి వెళ్లినప్పుడు.**

తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి కాలంలో ఇదే ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఒక పార్టీ మరో పార్టీపై ఆరోపణలు చేయడం, దానికి ప్రతిగా మరో ఆరోపణ చేయడం, ఆ తర్వాత సభలో ఆందోళన, సస్పెన్షన్లు.. చివరకు అసలు ప్రజా సమస్య వెనక్కి వెళ్లిపోవడం ప్రజలకు ఆందోళన కలిగించే పరిణామం.

**రాజకీయ పోరాటం అవసరమే**

రాజకీయాల్లో పోటీ లేకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. అందువల్ల కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ వంటి పార్టీల మధ్య పోటీ ఉండటం సహజమే.

**కానీ పోటీకి కూడా ఒక స్థాయి ఉండాలి.**

తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించడానికి సంవత్సరాల పాటు పోరాడారు. ఆ ఉద్యమంలో ఉద్యోగాలు, సాగునీరు, నిధులు, స్వయం నిర్ణయం వంటి అంశాలు ప్రధానంగా నిలిచాయి. రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా అదే ప్రజలు ఉద్యోగాలు, రైతు సమస్యలు, విద్య, వైద్యం, పట్టణ మౌలిక వసతులు, ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రభుత్వాల వైపు చూస్తున్నారు. అలాంటి సమయంలో శాసనసభలో గంటల తరబడి రాజకీయ ఆరోపణలే వినిపిస్తే ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు నిరాశ కలగడం సహజం.

**ఓటరు జాబితా అంశం కూడా కీలకమే**

ఇదే సమయంలో తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై రాజకీయ వాదోపవాదాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఓట్ల తొలగింపు ద్వారా రాజకీయంగా ప్రభావం చూపే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అయితే ఇవి రాజకీయ ఆరోపణలే; వాటిపై అధికారిక ప్రక్రియ, ఆధారాలు, ఎన్నికల సంఘం నిర్ణయాల ఆధారంగానే తుది అభిప్రాయం ఏర్పడాలి.

**ఇక్కడ అసలు ప్రశ్న వేరే ఉంది. ఒక ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు.**

అది కాంగ్రెస్ ఓటు అయినా, భారత రాష్ట్ర సమితి ఓటు అయినా, భారతీయ జనతా పార్టీ ఓటు అయినా, ఏ పార్టీకి చెందని ఓటు అయినా సరే. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కు. కాబట్టి ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత అవసరం. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాన్ని గౌరవించడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం రెండూ ప్రజాస్వామ్య బాధ్యతలే. సభలో మైక్ ముందు గట్టిగా మాట్లాడటం రాజకీయ సామర్థ్యానికి కొలమానం కాదు. ఒక మంచి ప్రశ్న అడిగి ప్రభుత్వాన్ని సమాధానం చెప్పేలా చేయడం, ఒక తప్పు విధానాన్ని సరిదిద్దేలా చేయడం, ప్రజా సమస్యకు పరిష్కారం సాధించడం.. ఇవే అసలైన రాజకీయ విజయాలు.

**తెలంగాణకు ఇప్పుడు మరింత పరిపక్వమైన రాజకీయ సంస్కృతి అవసరం.**

వ్యక్తిగత విమర్శలు తగ్గాలి. విధానాలపై చర్చ పెరగాలి. ప్రతిపక్షాన్ని శత్రువుగా చూడటం తగ్గాలి. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని అధికార పక్షం గుర్తించాలి. ప్రభుత్వాన్ని కూల్చడం ఒక్కటే ప్రతిపక్ష లక్ష్యం కాదని ప్రతిపక్షం గుర్తించాలి. ప్రజల సమస్యలు శాసనసభ తలుపు దాటి బయటకు రాకూడదు. వాటికి పరిష్కారం రావాలి. తెలంగాణ రాజకీయాలకు ఇప్పుడు మరో ఎన్నికల నినాదం కంటే రాజకీయ సంస్కరణ అవసరం. అధికార పక్షం తన పనిని ప్రజల ముందు ఉంచాలి. ప్రతిపక్షం ఆధారాలతో ప్రశ్నించాలి. శాసనసభ ప్రజాస్వామ్య చర్చకు వేదికగా నిలవాలి. రాజకీయ వేడి తగ్గాల్సిన అవసరం లేదు. కానీ ఆ వేడి ప్రజా సమస్యలపై ఉండాలి.. వ్యక్తిగత వైరం మీద కాదు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం, సెప్టెంబరు 12, 2026

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ అర్బన్ : సెప్టెంబర్ 5 2026 సంవత్సరానికి గాను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు అంబటి సత్యవతి, ఎస్జిటి బాలికల ప్రాథమిక పాఠశాల మరియు పరికి శంకర్, ఎస్ జి టి హనుమంతుని గూడెం లను ఘనంగా సత్కరించిన రెవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రి నారాయణ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రాంజీ నాయక్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి సంకా బద్రినారాయణ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం పాఠశాలనే తన కుటుంబంగా భావిస్తూ విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ వారి ఉన్నతికి బాటలు వేస్తున్నారని,వీరిని సన్మానించడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. మంచి ఉపాధ్యాయులకు సమాజం నుండి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అధికారుల సూచనలు పాటిస్తూ మరెన్నో శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఉపాధ్యాయుడు వీరిని ఆదర్శంగా తీసుకొని తమ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యరాంజి నాయక్, బానోతు బాలాజీ నాయక్, అకాడమిక్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ తోడేటి వెంకన్న, సామాజిక కార్యకర్త బుర్ర గోవర్ధన్, ఉపాధ్యాయులు నాగముని వరలక్ష్మి, లక్ష్మి,చామంతి, శిరీష రశ్మిత సాయికుమార్, ప్రియాంక నాగేంద్ర సుమలత,తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలో కన్సోలేషన్ బహుమతి సాధించిన కామేపల్లి విద్యార్థి

.అరుణ ప్రభ, డిండి ,సెప్టెంబర్ 11,దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని డిండి మండలంలోని కామేపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన ఎం రాకేష్ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి డ్రాయింగ్ఎస్ట్రబశ్రీ పోటీలలో పాల్గొని కన్సోలేషన్ బహుమతి సాధించారు. ఈ సందర్భంగారాజజు=డైరెక్టర్ హైదరాబాద్, రమేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని కామేపల్లి జెడ్పి హై స్కూల్ హెడ్మాస్టర్ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు రాకేష్ ను అభినందించారు.

## నేదునూరి పిలుపు "జీవన రాగం"




నిర్లక్ష్యపు లోకంలో
నిండైన ప్రశాంతత

మనిషి మనీ మాయలో పడి
తోటి మనిషిని మరి చాడు
స్వార్థపు రంగులేసుకొని
బంధాలను మరిచాడు

నటనల లోకంలో నిజాయితీకి
తావులేదు నమ్మకం మార్కెట్లో
అమ్మకమైంది
ఆర్థిక బంధాలే సమాజాన్ని
శాసిస్తున్నాయి

కరిగిపోయే విలువల ముందు
కన్నీటికి విలువ లేదు
కలిసి ఉండే కుటుంబాలు
కనుమరుగై పోతుంటే

సుఖ దుఃఖాలు పంచుకునే
స్నేహానికి అర్థం మారి
స్వార్థపు అవసరాలకైహద్దులు
దాటుతూ వంచనల వలలో
చిక్కుకొని ఇల్లుగుల్ల చేసుకునే
సంఘటనలు సమాజానికి
సవాలుగా నిలిచాయి

కాలాన్ని వృథా చేస్తూ డ్రగ్స్
మత్తు గుప్పిట్లో యువత
దారి తప్పి హత్యలకు
ఆత్మహత్యలకు పాల్పడే
దుష్ట సంస్కృతి పెట్రేగిపోతుంది

నైతిక విలువలు సామాజిక
కట్టుబాట్లు పూర్తిగా మరిచిపోయి
ఇంటిని దిద్దే మహిళా లోకం
ఓర్పును కోల్పోతుంది

సహజీవనం పేరున పవిత్రమైన
భార్యాభర్తల వ్యవస్థ అపనమ్మకం
వ్యక్తిగత విలాసాల విషయంలో
చిక్కుకొని ఒకరికి ఒకరు రక్షణగా
ఉండాల్సిన భార్యాభర్తలు
హత్యలకు ఆత్మహత్యలకు
పాల్పడి తమ సంతానాన్ని
హతమార్చడం అనాదాలుగా
మార్చే ప్రమాధకర ధోరణులు
సమాజంలో ప్రభలడం శోచనీయం

ఆధునికత పేరున నాగరికత
మోజులో మానవులు
బాధ్యతలను మరుస్తున్నారు
బంధాలను వీడుతున్నారు

అహంకారం ఆధిపత్య వాదం
రాజ్యమేలి పెళ్లి చేసుకున్న
జంటలు ఘర్షణ పడి
విడిపోతున్నాయి

జీవితాంతం ఒకరికి ఒకరు తోడు
నీడగా ఉంటామని ప్రమాణం
చేసిన వధూవరులు మరుక్షణమే
నీకు నువ్వే నాకు నేనే
ఎవరికి వారే యమునా తీరే
అనే నయా జీవితాన్ని
కోరుకోవడం సామాజిక
సమస్యగా పరిణమించింది

నీవు ఉంటే ఒక లాగా లేకుంటే
మరో లాగా మాట్లాడే మనుషులకై
ఆరాటం ఎందుకు?

అవసరానికి వాడుకునే
నకిలి బంధాల కోసం
ఆత్మగౌరవాన్ని వీడి
ఆరాటపడడం ఎందుకు?

పలకరించని పెదవుల
కోసంపదే పదే వెతుకకు
పట్టించుకోని మనుషుల
కోసం ప్రాధేయపడకు

మిమ్మల్ని కోల్పోవడానికి సిద్ధంగా
ఉన్న వారి వెనుక పడటం ఆపేసిన
మరుక్షణంలోనే మీ జీవితం
ప్రశాంతంగా మారుతుంది
మొదట్లో కొంత ఒంటరి తనం
అనిపించినప్పటికీ మిమ్మల్ని
పట్టించుకోమని ఇతరులను
బతిమాలడం కోసం వృధాచేసిన
శక్తి క్రమంగా మీకే అర్థమౌతుంది

ఎవరో నిన్ను గుర్తించాలని
నిన్ను నువ్వు తక్కువ చేసుకోకు
ఆత్మన్యూనతను విడనాడు
ఆత్మగౌరవంతో బతుకు
ఎదుటి వారి నిర్లక్ష్యానికి
నీ ప్రశాంతతను బలిచేయకు

మారుతున్న సమాజంలో
నీకంటూ ఒక లోకముంది
ప్రేమించే నీ హృదయానికి
అర్థం పరమార్థం ఇంకొకటి
ఉంటుంది

ఈ జీవితాన్ని మళ్ళీ
జీవించడానికి ఇంకో
అవకాశం రాదు
ఉన్నది ఒక్క జీవితమే

మనస్ఫూర్తిగా ప్రేమించండి
నచ్చినట్లు జీవించండి
మీ జీవితాన్ని మీకు కావలసిన
రీతిలో మలచుకుంటూ శక్తి
వంచన లేకుండా శ్రమించండి
విజయాల సంతోషాన్ని
మీ కళ్ళముందే ఆస్వాదించండి

నిన్ను కాదన్న వారిని వదిలేసి
ముందుకు సాగిపో నిజమైన
సంతోషాన్ని నీలోనే వెతుక్కో
నీ జీవితానికి నీవే రాజువు

అలల లాంటి ఆలోచనలను
అదుపులో ఉంచుకో
అందమైన జీవితాన్ని
ప్రశాంతంగా గడుపుకో

నిన్ను నీవు తక్కువ అంచనా
వేసుకోవడమే ప్రపంచంలో
అన్నిటి కంటే పెద్ద పాపం.

నీ ప్రశాంతకు నీగౌరవానికి
నువ్వె బాధ్యుడివి.
నిన్ను గుర్తించని
సమాజం కోసం
కాకుండా నీలోని
దైవత్వాన్ని మేల్కొలిపి
ధైర్యంగా
ముందుకు సాగిపో.
స్వామి వివేకానంద

స్వామి వివేకానంద
వ్యాఖ్యను స్ఫూర్తిగా తీసుకొని
పట్టించుకొని వారి కోసం
పాకులాడక జీవితంలో
ప్రశాంతతకై సాగిపోవాలి



**నేదునూరి కనకయ్య**
**రచయిత కాలమిస్ట్ అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**కరీంనగర్ , 9440245771**

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరులో తెలంగాణ ఉద్యమ కారుడు

## ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి పిండిగ అలియాస్ తెలంగాణ వెంకన్న




ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమ కారుడు పిండిగ అలియాస్ తెలంగాణ వెంకన్న పోటీ చేస్తారు అని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న పిండిగ వెంకన్న అలియాస్ తెలంగాణ వెంకన్న మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన పిండిగ వెంకన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు అని సమాచారం. మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన తెలంగాణ విద్యా వంతుల వేదిక, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీలో పిండిగ వెంకన్న పని చేసిన కారణంగా మూడు జిల్లాలకు చెందిన ఉద్యమ నాయకులతో పరిచయాలు, అనుబంధం ఉండటం వెంకన్నకు కలిసి వచ్చే అంశం అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మలిదశ ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న వెంకన్న నేటికి ఏ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోలేదని స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు రావడానికి ప్రధాన కారణం అని తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేట సమీపంలోని కుడకుడ ప్రాంతం వెంకన్న పూర్వీకులు కావడంతో ఆ జిల్లా ఉద్యమ కారులతో పాటు విస్తృతమైన బలమైన బంధుగణం జిల్లా వ్యాప్తంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన వెంకన్నకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమ నేపథ్యం ఉన్న వారితో పాటు సమీప బంధువులు, స్నేహితులు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉంటారని ఖమ్మం జిల్లా ఉద్యమ కారులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం విద్యావంతులు బుద్ధి జీవులతో ఏర్పాటు తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ జేఏసీ కన్వీనర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా రిజిస్టర్ నెంబర్ 353/2022 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఆ సంస్థకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అదే క్రమంలో తెలంగాణ ఉద్యమ కారులకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు ఉద్యమ కారులకు 250 ఇంటి స్థలం, ఇతర సంక్షేమం గురించి ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా పిండిగ వెంకన్న పేరు మీద ప్రభుత్వం నుంచి అధికారికంగా రిప్లై లెటర్ రావడం జరిగింది. ఇటీవల జరిగిన కేకే కమిటీ సమావేశంలో పాల్గొన్న వెంకన్న తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం హక్కుల కోసం ప్రసంగించడం జరిగింది. తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల్లో తెలంగాణ విద్యా వంతుల వేదిక ద్వారా జరిగిన కార్యక్రమాల్లో వెంకన్న క్రియాశీలకంగా పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ జేఏసీ ద్వారా జరిగిన అన్ని ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న వెంకన్న అనూహ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు అని సమాచారం. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కూడా ఉద్యమ కారుల సంక్షేమం హక్కుల కోసం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. సామాజిక ఉద్యమాలకు మద్దతుగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ జేఏసీ ఏర్పాటు చేసి సామాజిక ఉద్యమాల్లో వెంకన్న నేటికి క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న కారణంగా వెంకన్నకు ఈ మూడు జిల్లాలకు చెందిన విద్యావంతులు, ఉద్యమ కారులు, ఉద్యమ సంఘాలు, ప్రజా సంఘాలతో వెంకన్నకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పరిచయాలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా రాజీలేని పోరాటం చేసిన పిండిగ వెంకన్న ఇంటి పేరు చివరకు తెలంగాణ వెంకన్నగా మారింది. మలిదశ ఉద్యమంలో తెలంగాణ వెంకన్న ఉద్యమ కార్యకర్తగా క్షేత్ర స్థాయిలో అన్ని ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయడానికి కృషి చేశారు. 2013 ఫిబ్రవరి 9 న కొత్తపేట ప్రాంతంలో గ్రేటర్ హైదరాబాద్ విద్యా వంతుల సమావేశాన్ని తెలంగాణ వెంకన్న నిర్వహించారు. ఈ సమావేశానికి వక్తగా హాజరైన విప్లవ కవి వరవరరావు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విద్యా వంతుల సమావేశం రోజునే ఉగ్రవాది అఫ్జల్ గురును ఉరిశిక్ష అమలు చేశారు. ఉగ్రవాది అఫ్జల్ గురు ఉరిశిక్షను వరవరరావు నాటి విద్యా వంతుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. దీంతో సమావేశానికి హాజరైన బిజెపి సానుభూతిపరులు వరవరరావు వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆయన ప్రసంగాన్ని అడ్డుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న సమావేశంలో ఉగ్రవాది ఉరిశిక్ష గురించి మాట్లాడటం సరైంది కాదని బిజెపి సానుభూతిపరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో విద్యా వంతుల సమావేశం రసాభాసగా మారింది. టిజెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం సార్ జోక్యం చేసుకొని తెలంగాణ సమావేశంలో రాష్ట్ర సాధన అంశమే ఎజెండాగా కొనసాగుతుందిని ప్రకటించారు. వరవరరావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర సాధన ఉద్యమం కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం ఉద్యమ వ్యాప్తికి తీవ్రంగా దోహదపడిందని చెప్పవచ్చు. తెలంగాణ వెంకన్న నిర్వహించిన నాటి మహసభలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ విద్యా వంతుల వేదిక కమిటీకి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుధీర్ఘ ఉద్యమ అనుభవం ఉన్న విప్లవ కవి వరవరరావు నాటి గ్రేటర్ హైదరాబాద్ కమిటీలో కార్యవర్గ సభ్యునిగా అవకాశం ఇవ్వాలని వేదిక ద్వారా విజ్ఞప్తి చేయడం గొప్ప విషయం. నాటి గ్రేటర్ హైదరాబాద్ విద్యా వంతుల సమావేశానికి వరవరరావుతో పాటు తెలంగాణ ఉద్యమ నేతలు ప్రొఫెసర్ కోదండరాం సార్ మల్లేపల్లి లక్ష్మయ్య, శ్రీధర్ రావు దేశ్ పాండే, పిట్టల రవీందర్, గురజాల రవీందర్, టంకశాల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని దినపత్రికల ఇంచార్జులు మరియు జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టు ధూం ధాం పెద్ద ఎత్తున జరిగింది. నాటి జర్నలిస్టుల ధూం ధాం సభకు కూడా తెలంగాణ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సభకు తెలంగాణ ఉద్యమ నాయకులు సాంబశివుడు, ప్రొఫెసర్ కోదండరాం సార్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు అఖిల పక్ష నేతలు ఉద్యమ కారులు వందల సంఖ్యలో హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి 250 గజాల స్థలం పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలంగాణ వెంకన్న ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్యమ కారులకు 250 గజాల స్థలం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టం చేసిన విషయాన్ని తెలంగాణ వెంకన్న ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఉద్యమ కారులకు నిజంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టం చేసిన 250 గజాల స్థలం ప్రకటన తీవ్ర ప్రభావం చూపింది. దీంతో మెజారిటీ ఉద్యమ కారులు క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేశారు. అదీగాక తెలంగాణ జన సమితి నేత ప్రొఫెసర్ కోదండరాం సార్ కూడా కాంగ్రెస్ పార్టీ కూటమిలో ఉండటంతో ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రకటన అమితంగా ఆకట్టుకుంది. టిజెఎసి చైర్మన్ గా ప్రొఫెసర్ కోదండరాం సార్ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఉద్యమ నేతలు ఉద్యమ కారులకు 250 గజాల స్థలం పెద్ద భరోసా ఇచ్చింది. ఉద్యమంలో పాల్గొని కేసులు నమోదు అయిన వారికే 250 గజాల స్థలం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రపంచ చరిత్రలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎటువంటి హింస లేకుండా జరిగిన మహత్తర ప్రజా ఉద్యమం తెలంగాణ మలిదశ ఉద్యమం. ఎల్బీనగర్ ప్రాంతంలో తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నా శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య లాంటి వారు ఎంతో మంది తెలంగాణ కోసం చావుకు తెగించిన విషయాన్ని తెలంగాణ వెంకన్న గుర్తు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమ కారునికి 250 గజాల స్థలం కేటాయించాలని తెలంగాణ వెంకన్న డిమాండ్ చేస్తున్నారు. కేకే కమిటీ ఆరు నెలల్లో ఉద్యమ కారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని వెంకన్న కోరుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్ దగ్గర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉద్యమ కారుల లిస్ట్ ఉండే అవకాశం ఉంది. విశాలమైన భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాట యోధులను కూడా గుర్తించారు.

అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన యోధులను గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. సకల జనుల సమ్మె, సాగర్ హారం, మిలియన్ మార్చ్, సడక్ బంద్, సంసద్ యాత్రలు చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు విజయవంతం చేయడానికి ఉద్యమ కార్యకర్తగా వెంకన్న క్రియాశీలకంగా పాల్గొన్నాడు. తెలంగాణ విద్యా వంతుల వేదిక గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా విద్యా వంతుల సమావేశాలు నిర్వహించి తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో పిండిగ

అలియాస్ తెలంగాణ వెంకన్న ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్న కారణంగా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

## కుల దూషణలు.. అనుచిత ప్రవర్తనపై నివేదికలు ఇవ్వండి

**డీజీపీకి తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఆదేశం**

**రెండు ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని స్పష్టం..**
**తదుపరి విచారణ అక్టోబర్ 9న**

హైదరాబాద్, సెప్టెంబర్ 11: కుల ఆధారిత దూషణలు, మహిళా పోలీసు సిబ్బంది పట్ల అనుచిత ప్రవర్తనకు సంబంధించిన రెండు ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. కమిషన్ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సెప్టెంబర్ 7న జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెండు ఘటనలపై దాఖలైన ఫిర్యాదులను కమిషన్ విచారించింది. ఎస్.ఆర్. నంబర్ 3678/2026లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తదితరులు ఫిర్యాదు చేశారు. భారాస ఎమ్మెల్సీ తాటా మధుసూదన్.. దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మీడియా సమక్షంలో అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు చెందిన సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ఎదుట దళితులు నిరసన నిర్వహించిన సమయంలో భారాస నాయకురాలిగా పేర్కొన్న పావని గౌడ్, మరికొందరు పసుపు నీరు, పాలు చల్లి ప్రాంతాన్ని శుద్ధి చేశారని ఆరోపించారు. నిరసనకారులను అవమానకర పదజాలంతో దూషించినట్లు పేర్కొంటూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు. ఎస్.ఆర్. నంబర్ 3680/2026లో ఇందిరా శోభన్ చేసిన ఫిర్యాదులో.. శాసనసభ ప్రాంగణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కొంతమంది భారాస ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలు తొలగించి, విధుల్లో ఉన్న మహిళా పోలీసు సిబ్బంది సమక్షంలో అర్ధనగ్నంగా నిలబడినట్లు ఆరోపించారు. ఈ ఘటనతో మహిళా పోలీసులకు ఇబ్బంది, మానసిక వేదన, అవమానం కలిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి గౌరవం, భద్రతపై ప్రభావం చూపిన ఈ ఘటనపై విచారణ జరిపి, నిఘా కెమెరాలు, ఇతర వీడియో దృశ్యాలను పరిశీలించి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించిన కమిషన్.. తెలంగాణ డీజీపీ నుంచి సమగ్ర నివేదికలు కోరింది. తదుపరి నివేదికల పరిశీలన కోసం రెండు కేసులను అక్టోబర్ 9, 2026కు వాయిదా వేసింది.



## తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

**:పంజాల అశోక్ గౌడ్**

గజ్వేల్ అరుణ ప్రభ : రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర విమోచన అధికారికంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ రాజు గారికి వినతి పత్రం అంద జేయడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పరిపాలించి సమైక్య దినోత్సవం పేరుతో తెలంగాణ ప్రజలు మోసం చేసింది అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేస్తూ కాలం గడుపుతుంది అని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలుపడం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎల్కంటి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వంజరీ రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు మన్నే శేఖర్ దాతర్ పల్లి సర్పంచ్ దివ్యరాజు మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప స్వామి బారు అరవింద్ మండల ఉపాధ్యక్షులు కూర స్వామి శాతం స్వామి నరసింహారెడ్డి సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ ఆనంద్ సాయి మండల సీనియర్ నాయకులు బోయిని సత్యం కర్నాల శ్రీనివాస్ రిమ్మనగూడ వార్డ్ మెంబర్ బాచిని శివప్రసాద్ మండల నాయకులు మల్లేశం కర్ణాకర్ నరేష్ లింగస్వామి నగేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మెడికల్ సీట్లు - తెలంగాణ విద్యార్థులకే ఇవ్వాలి!

అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ అర్బన్ : హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ నీట్ తల్లితండ్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో హాజరై ప్రసంగించిన డాక్టర్ వివేక్ (డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు తెలంగాణ తెచ్చుకున్నదే "మన నీళ్ళు – నిధులు – నియామకాలు" కోసం కానీ నేడు తెలంగాణ లో మన నియామకాలు వేరే రాష్ట్రం వారు దోచుకుపోతున్నారు అంటే యావత్ సమాజం సిగ్గుపడాలి అని అన్నారు.లి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 150 సవరించకపోతే అసెంబ్లీ తెలంగాణ నీట్ విద్యార్థులతో అసెంబ్లీ స్తంభింపచేస్తాం అన్నారు "తెలంగాణ రాష్ట్ర మెడికల్ సీట్లు తెలంగాణ విద్యార్థుల హక్కు.. వాటిని ఇతర రాష్ట్రాల విద్యార్థులకు దోచిపెట్టే జీవో నెంబర్ 150ను వెంటనే సవరణ చేయాలని డాక్టర్ వివేక్ గారు డిమాండ్ చేశారు!" తెలంగాణ ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, తెలంగాణ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వైద్య సీట్లు.. కానీ జీవో నెంబర్ 150 పేరుతో తెలంగాణ విద్యార్థుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకునేది లేదు......తెలంగాణలో చదివి, తెలంగాణలోనే వైద్య విద్యను అభ్యసించాలని కలలు కంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల ఆశలపై ఈ నిర్ణయం నీళ్లు చల్లుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంనీట్ విద్యార్థుల తల్లి తండ్రులు సంఘం యాదగిరి అధ్యక్షతన జరగగా ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ ,గాలి వినోద్ కుమార్ డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్ కోశాధికారి గూగులోతు సూర్య



ప్రకాష్ తెలంగాణ క్రాంతిదల్ పృధ్వీరాజ్ తెలంగాణ శ్యామ్ సామాజిక ఉద్యమకారుడు బక్క జడ్సన్ ఖమ్మం డాక్టర్ మెడికల్ అకాడమి చైర్మన్ రాయల సతీష్ బాబు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి,పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు,యూ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు మధు,వివిధ జిల్లాల పేరెంట్స్,మేధావులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పదేళ్లుగా మట్టి వినాయకుల తయారీ

### పర్యావరణ పరిరక్షణకు పదేళ్లుగా మట్టి వినాయకుల తయారీ!

### సొంత ఖర్చులతో వేలాది మట్టి విగ్రహాలు..

### ఆధ్యాత్మిక సేవలో వంగపల్లి అంజయ్య స్వామి



గజ్వేల్ అరుణ ప్రభ : ఆలేరు: శ్రీ కైలాసపురం రేణుకా అమ్మవారి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు కొనసాగింపు పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ గత పది సంవత్సరాలుగా సొంత ఖర్చులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తూ ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి నాయకులు, సంఘకర్త, రేణుకాదేవి ఉపాసకులు డా. వంగపల్లి అంజయ్య స్వామి సేవలను పలువురు అభినందించారు.ఆలేరు మున్సిపల్ పరిధిలోని స్వగృహంలో గత పదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు వేలాది విగ్రహాలను ఎలాంటి లాభాపేక్ష లేకుండా సొంత ఖర్చులతో తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ప్రజలు ప్రకృతి అనుకూలమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని అంజయ్య స్వామి సూచించారు. ఈ సందర్భంగా శ్రీ కైలాసపురం రేణుకా అమ్మవారి భక్తుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి మాట్లాడుతూ.. డా. వంగపల్లి అంజయ్య స్వామి చేస్తున్న పర్యావరణ, ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమన్నారు. రేణుకా అమ్మవారి దివ్య ఆశీస్సులతో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి పొన్నూరు గ్రామానికి చెందిన పోతుగంటి రవీందర్, నాగేష్, చాతిరాజ్ పెల్లి ప్రభ, శాతరాజుపల్లి నాగమణి, పోతుగంటి పెంటయ్య, పోతుగంటి సుశీల తదితరులు సహకరిస్తూ గత పది సంవత్సరాలుగా మట్టి విగ్రహాల తయారీలో భాగస్వాములవుతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల తయారీని కొనసాగిస్తూ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# అంగవైకల్యం అనేది శారీరకంగానే కానీ ప్రతిభకు ఆటంకం కాదు

### జిల్లా ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు





అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలోని ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు కూడా చాలా ప్రతిభతో మిగతా పిల్లల మాదిరిగానే అన్ని సాధించాలని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలలు కంటున్నారని అటువంటి వారిని మనము ప్రోత్సహించి వారి వైకల్యాన్ని వారు మరిచే విధంగా వారిని చిన్నతనం నుండే అన్ని విధాలుగా ప్రోత్సహించటం వలన వారిలో దాగివున్న సామర్థ్యాలను వారు పెంపొందించుకొని అన్ని రంగాలలో రాణించగలుగుతారని పేర్కొన్నారు. ఎంతోమంది వైకల్యం కలవారు కూడా క్రీడలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించగలిగారని అదేవిధంగా ప్రతి రంగంలో సాధారణ వారి కంటే కూడా మెరుగైనటువంటి ప్రతిభాపాటవాలను చూపి గొప్ప స్థాయికి చేరుకున్నారని అటువంటివారీ జీవితాలను స్ఫూర్తిగా తీసుకునే విధంగా వారి జీవిత గాథలను పిల్లలకు చిన్నప్పటినుండి తెలియజేయడం వల్ల వారిలో బలమైన ఆశయం పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి అప్పారావు, ఐ ఇ కోఆర్డినేటర్ వంగ సురేష్, జి ఈ సి ఓ గాయత్రి, ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వెంకటేశ్వర్లు,ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యురాలు డాక్టర్ సౌమ్య, జిల్లా లీగల్ సెల్ అడ్వైజరీ బాధ్యులు రాజకుమార్ మరియు ఆర్ పి లు అనిల్,, కపిల్, మమత, బిక్షపతి, రామకృష్ణ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ,ఐ ఈ ఆర్ పి లు సతీష్, రమేష్, రవి కుమార్ ,నరేష్ , జమునా ,కళ్యాణి, వీరేందర్ ,వీరయ్య, యాకయ్య మరియు వివిధ మండలాల నుంచి విచ్చేసిన సుమారు 150మంది సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 365 మంది విద్యార్థినులకు రక్త వర్గ నిర్ధారణ!

### ఆరోగ్య చైతన్యం.. రక్తదానంపై అవగాహన..

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విజయవంతంగా శిబిరం






గజ్వేల్, అరుణ ప్రభ : విద్యార్థినులు తమ రక్త వర్గాన్ని తెలుసుకోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రక్త వర్గం ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించేందుకు గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రక్త వర్గ నిర్ధారణ, ఆరోగ్య అవగాహన శిబిరం నిర్వహించారు. జంతుశాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు--1, 2 సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 365 మంది విద్యార్థినులు, బోధనా, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినుల రక్త వర్గాలను పరీక్షించి నమోదు చేశారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్త వర్గం సమాచారం ఎంత కీలకమో వివరించడంతో పాటు, స్వచ్ఛంద రక్తదానం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. వివిధ రక్త వర్గాలు, రక్త వర్గ అనుకూలత, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం వంటి అంశాలపై పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితా అబ్రహాం మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల బాధ్యత వహించడంతో పాటు సమాజ ఆరోగ్యానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. వైస్ ప్రిన్సిపాళ్లు కమల క్రిష్టియానా, డా. జె. ఉమారాణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ లక్ష్మి కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. జంతుశాస్త్ర విభాగాధిపతి పి. శ్రీలత ఆధ్వర్యంలో, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. పి. సౌజన్య (యూనిట్--1), డా. కె. సరోజ (యూనిట్--2) సమన్వయంతో శిబిరం నిర్వహించారు. జంతుశాస్త్ర అధ్యాపకురాలు దీపికతో పాటు ఇతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమం విజయవంతానికి సహకరించారు. ప్రతి విద్యార్థి తన రక్త వర్గాన్ని తప్పనిసరిగా తెలుసుకోవాలి.. అత్యవసర సమయంలో ఈ సమాచారం ప్రాణాలను కాపాడే కీలక సమాచారంగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. యువతలో స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన, సేవా భావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# గణేష్ మండపాలకు ఆన్‌లైన్ అనుమతి తప్పనిసరి

### గణేష్ మండపాలకు ఆన్‌లైన్ అనుమతి తప్పనిసరి

### భద్రతా నిబంధనలు పాటించాలి.. గజ్వేల్ సీఐ రవి కుమార్



గజ్వేల్ అరుణ ప్రభ : ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ చతుర్థి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలని గజ్వేల్ సీఐ రవి కుమార్ సూచించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ పోర్టల్ ద్వారా మండపాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులో మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల వివరాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అధికారులు దరఖాస్తును పరిశీలించిన అనంతరం క్యూ.ఆర్. కోడ్/డిజిటల్ ఎన్.ఓ.సీ ద్వారా అనుమతి జారీ చేస్తారని పేర్కొన్నారు.

**భద్రతా నిబంధనలు తప్పనిసరి**

గణేష్ మండపాల ఏర్పాటు వల్ల ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటించడంతో పాటు అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను కూడా తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అనుమతి లేని ప్రదేశాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదని, ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని గజ్వేల్ సీఐ రవి కుమార్ కోరారు.



# బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా హిందీ దివస్

అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ : ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో బ్రాహ్మణపల్లి ముందస్తు హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు సెప్టెంబర్ 14న పాఠశాలకు సెలవు కావడంతో ముందుగానే హిందీ దివస్ ను జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రు గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు మాడిశెట్టి సూర్యప్రకాష్ మాట్లాడుతూ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు బాలగీత్, వాచక్ ప్రతిక్రియ, ఉపన్యాస పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ ని విద్యార్థులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు.పాలకుర్తి మౌనిక, గొట్టిముక్కల పవన్ రాజ్, రాచకొండ ఉపేందర్, బానోత్ శంకర్ గిద్దె శృతి, షబానా, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జోనల్ కమిషనర్ వికాస్ మహతోకు రాక్ టౌన్ అసోసియేషన్ వినతి

హైదరాబాద్: రాక్ టౌన్ కాలనీకి సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని రాక్ టౌన్ అసోసియేషన్ ప్రతినిధులు జోనల్ కమిషనర్ వికాస్ మహతోను కోరారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు గురువారం జోనల్ కమిషనర్‌ను కలిసి కాలనీలో పెండింగ్‌లో ఉన్న పలు పనులు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ప్రతినిధుల వినతిపై జోనల్ కమిషనర్ వికాస్ మహతో సానుకూలంగా స్పందించారు. కాలనీ సమస్యలను పరిశీలించి, పెండింగ్ పనుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తప్పక తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాక్ టౌన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి, కార్యదర్శి జైపాల్ రెడ్డి, సలహాదారు సంపత్ కుమార్ పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కొనసాగిస్తే సహించేదిలేదు

### రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో

### బోడగుట్ట తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి ఎం తిరుపతిరావు సూచనల మేరకు మానుకోట మున్సిపల్ పరిధిలోని బోడగుట్ట తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం రూరల్ సిఐ అంజలి నేతృత్వంలో శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం రూరల్ ఎస్సై రాజు, రవి కిరణ్, సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేయగా 35 లీటర్ల గుడుంబా, 1000 లీటర్ల బెల్లం పానకం మరియు 15 వాహనాలను సీజ్ చేసి మహబూబాబాద్ రూరల్ ఎస్సై ఆరుగురి పై కేసు నమోదు చేయడం జరిగింది బెల్లం పానకమును అక్కడే ధ్వంసం చేయడం జరిగింది వాహనాలకు ఫైన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా రూరల్ సీఐ అంజలి మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడుస్తూ చెత్త వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ లాంటి నిషేధిత మత్తు పదార్థాలు క్రయవిక్రయాలు చేస్తే కఠిన శిక్షలు తప్పవని తండావాసులు ఉద్దేశించి ఆమె అన్నారు కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం, సెప్టెంబరు 12, 2026

# సమాజంలో అత్యున్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

## ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులచే ఘన సన్మానం

అరుణప్రభ 11సెప్టెంబర్ మహబూబాబాద్ : ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి లో ఈరోజు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు సన్మానించడం ఉపాధ్యాయులకు గొప్ప వరమని ఇలాంటి అవకాశం కొందరికే దక్కుతుందని, ఆ అవకాశం వీరికి దక్కడం గొప్ప అదృష్టంగా భావించాలని అన్నారు. గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్యాభ్యాసాన్ని మరియు విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తు వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులే ముందుకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సూచనల మేరకు విద్యాశాఖ బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు అన్ని విద్యాసంస్థలలో ఇంగ్లీష్ ప్రావీణ్యత, ప్రతి సబ్జెక్టుపై పట్టు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, నిర్వహిస్తూ, పక్క డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అత్యుత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధనలు సాగుతున్నాయని,



కావున జిల్లా ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత భవిష్యత్తు కోసం ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు, జెడి అనసూయ, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హార్టికల్చర్ అధికారి మరియన్న, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి గిరిజ, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య, సన్మాన గ్రహీతలు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఉపాధ్యాయులు ఆవునూరి రవి, ఆర్ రాధిక, సిహెచ్ శ్రీజ, కవిత, మమత మరియు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అచ్చ ప్రశాంత్, సందు సురేష్, కారింగుల రాజశేఖర్, లావణ్య , అబ్దుల్ హైమద్, పెద్ద మాముల నాగరాజు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనం నడిపితే జైలు.. జరిమానా తప్పదు

## 182 మందికి జరిమానా విధించిన వేములవాడ కోర్టు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11 (అరుణప్రభ): మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై వేములవాడ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 182 మందిని లోక్ అదాలత్‌లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరిచారు. కేసులను విచారించిన మేజిస్ట్రేట్ మేఘన నిందితులకు జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించారు. కోర్టు 182 మందికి వివిధ మొత్తాల్లో జరిమానాలు విధించింది. ఇందులో 52 మందికి ఒక్కొక్కరికి రూ.4 వేల చొప్పున, 26 మందికి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున, 45 మందికి ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున, మరో 59 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ దిలీప్‌తో కలిసి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలను రోడ్డున పడేయవద్దని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా తమతో పాటు ఎదుటి వారి కుటుంబాల్లోనూ విషాదం నింపవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో




ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ హెచ్చరించారు.

# వాడపల్లి వెంకన్న స్వామి హోర్డింగ్‌లను తెలంగాణలో ఏర్పాటు చేయాలి

## మానుకోట పార్లమెంటరీ కన్వీనర్ మరియు పాలక మండలి సభ్యులు కొండపల్లి రామచంద్రరావు వెల్లడి



అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొండపల్లి రామచందర్ రావు,ఆలయ దర్మకర్తల మండలి సభ్యులు,టిడిపి పార్లమెంట్ కన్వీనర్ ,మహ బూబాబాద్,సుతారపు వెంకటనారాయణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి,పిట్టల రాము టిడిపి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు,మిత్రులు ప్రముఖ మహబూబాబాద్ వ్యాపారస్థులు నాళ్ళ వీరన్న,నాళ్ళ మల్లికార్జున్ శ్రీ వెంకటేశ్వర స్వామిని



దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి వెద పండితులచే ఆశీర్వచనం స్వీకరించారు. ఆలయ చెర్మెన్ వెంకటపతి రాజ కలిసి శుభాకాంక్షలు తెలిపి దేవాలయా ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకు న్నారు. అనంతరం దర్మకర్తల మండలి సభ్యులు రామచం దర్ రావు బోర్డు మీటింగ్ లో పాల్గోని కోనసీమ తిరుమల వాడపెల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విశిష్టత గురించి తెలుపుటకు తెలంగాణ రాజదాని హైదరాబాద్ లో మరియు పెద్ద పట్టణాల లో హోర్డింగ్ లు ఎర్పాటు చెయూలని ప్రతిపాదించగా సభ్యులు ఎకగ్రీవంగా తీర్మాణం చెసారు

# సమయస్ఫూర్తితో ప్రమాదాన్ని నివారించిన సీఐ అంజలి



అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ అర్బన్ : మానుకోట రూరల్ మరియు ఇంచార్జి టౌన్ సిఐ అంజలి సమయస్ఫూర్తితో పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగారు వివరాల్లోకి వెళితే మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక రామాలయం అండర్ బ్రిడ్జ్ దారిలో ఎడమవైపు కాలి షెటర్స్ అన్ని మూసివేయగా ఆ పాడుబడ్డ బిల్డింగ్ పక్కన చెత్తాచెదారం ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు మంటలు అంటించగా ఒక్కసారే పెద్ద ఎత్తున మంటలు రాగా విధి నిర్వహణ నిమిత్తం సీఐ అంజలి అటువైపు వెళ్తుండగా పసిగట్టి తక్షణమే తన సిబ్బందితో కలిసి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలను స్వతగా నీరు తీసుకొచ్చి పోయడంతో పెను ప్రమాదం తప్పింది అనంతరం పోలీస్ సిబ్బంది ఫైర్ స్టేషన్కు సమాచారం అందించగా హుటాహుటిన సంఘటన స్థలానికి ఫైర్ స్టేషన్ వచ్చి మంటలు ఆర్పింది ముందస్తుగా అప్రమత్తమైన సీఐ అంజలి తన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డిఎస్పిమరియు స్థానికులు వాహనదారులు పలువురు ఆమె యొక్క సాహసాన్ని అభినందించారు



# రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

## అధికారులు పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలి.

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11 (అరుణప్రభ): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు చేపడుతున్న 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్.. మురుగు నీటి కాలువ, విద్యుత్ టవర్ల నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో పనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో వివరాలు సేకరించారు.అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధునాతన గోశాల నిర్మాణ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైన మేరకు కూలీల సంఖ్యను పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పనుల నాణ్యతను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ భీమ్లా నాయక్, డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# దిండి మండలస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడాకారుల ఎంపిక

అరుణ ప్రభ, డిండి, సెప్టెంబర్ 11 ,దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని దిండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం రోజున మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలలో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్, మరియు అథ్లెటిక్స్ విభాగాలలో అండర్ 14 అండర్ 17 గర్ల్స్ అండ్ బాయ్స్ క్రీడాకారుల ఎంపికను డిండి ఎంఈఓ నరసింహ, డిండి సర్పంచ్ రవి ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి,,జెడ్పి హై స్కూల్ హెచ్ఎం గీతాంజలి రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుల ఉద్దేశించి మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ,క్రీడలకు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, దేహ దారుఢ్యము పెంపొందించుకోవచ్చుని, చదువుతోపాటు,క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఎంఈఓ అన్నారు .సర్పంచ్ రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు పట్ల శ్రద్ధ వహించి, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని ,జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, క్రీడలు శరీర దారుఢ్యాన్ని ,క్రమశిక్షణను పెంపొందించుకోవచ్చుని, తద్వారా మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని అన్నారు విధంగా విద్యార్థులు శ్రద్ధ వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీను ,ఇద్దయ్య, జ్యోతి ,శ్రీనివాస్ ,నవనీత, జ్యోతి ,ఎస్ఓ లక్ష్మి ,స్థానిక డిప్యూటీ సర్పంచ్ కౌసర్ రషీద్ ,తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే రక్షణ - విద్యార్థుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

## పెనుగొండ జెడ్ పి హెచ్ ఎస్ లో షీ టీం,

## ఎ హెచ్ టి యు , భరోసా సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన

అరుణప్రభ 11 సెప్టెంబర్ మహబూబాబాద్ : విద్యార్థినీ విద్యార్థుల భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళలు మరియు బాలల రక్షణ, మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెనుగొండ జడ్.పి.హెచ్.ఎస్. హైస్కూల్‌లో షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భరోసా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎదుర్కొనే వివిధ సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాలపై సిబ్బంది అవగాహన కల్పించారు. షీ టీం సిబ్బంది మహిళలు, బాలికలకు అందించే రక్షణ సేవలు, వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు ఫిర్యాదు చేసే విధానం, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచే విధానం గురించి వివరించారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, అనుమానాస్పద లింకులు, ఓటీపీ లు, ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పిల్లల భద్రతలో భాగంగా గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై కూడా అవగాహన కల్పించారు. ఎ హెచ్ టి యు సిబ్బంది మానవ అక్రమ రవాణా నుంచి రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తెలియని వ్యక్తులు ఇచ్చే ప్రలోభాలకు లోనుకావద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. భరోసా కేంద్రం సిబ్బంది మహిళలు, చిన్నారులకు అందించే సేవలు, కేంద్రం విధులు మరియు బాధ్యతలను వివరించారు. ముఖ్యంగా బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం, బాలల హక్కులు మరియు భద్రతకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అత్యవసర పరిస్థితుల్లో షీ టీం -- 8712656935, పోలీస్ అత్యవసర సేవలు -- 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ -- 1930, మహిళల హెల్ప్‌లైన్ -- 118, చైల్డ్ హెల్ప్‌లైన్ -- 1098 నంబర్లను విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం




గురునాథరావు, అధ్యాపక సిబ్బంది, 110 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, సుధారాణి, ప్రియాంక, ఎ హెచ్ టి యు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, అరుణ, పార్వతి, భరోసా సిబ్బంది పార్వతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# రైతు నిరసన విజయం

## రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి: కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి



అరుణ ప్రభ శంషాబాద్ శంషాబాద్ జోన్ సెప్టెంబర్ 11 ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని శంషాబాద్ మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఇచ్చిన ఒక్కరోజు నిరసన పిలుపు విజయవంతమైందని ఆయన అన్నారు. శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్తోందన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో విద్యార్థుల స్కాలర్‌షిప్ సమస్యలపై గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నప్పటికీ రైతుల సమస్యలపై తగినంతగా చర్చ జరగడం లేదని ఆయన ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పాయల్ శంకర్ రైతులు, కిసాన్ మోర్చా నాయకులతో కలిసి ట్రాక్టర్‌ను స్వయంగా నడుపుకుంటూ అసెంబ్లీకి చేరుకుని నిరసన తెలిపారని పేర్కొన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ, పంటల బీమా, కౌలు రైతులకు బీమా వంటి పథకాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల సమస్యలపై స్పందించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కిసాన్ మోర్చా నాయకులు రాజిరెడ్డి, మహేందర్, రమేష్, మొయినాబాద్ మండలానికి చెందిన జిల్లా నాయకులు మోర నర్సింహారెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుంపర్తి కాలనీకి ప్రత్యేక వార్డు హోదా ఇవ్వాలి



ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) తుంపర్తి కాలనీ/పోతులనాగేపల్లి లేఅవుట్‌ను ధర్మవరం మున్సిపాలిటీలో విలీనం చేసి, డెలిమిటేషన్‌లో ప్రత్యేక వార్డుగా చేర్చాలని ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకులు మంజుల నరేంద్ర, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 1,500 పేద కుటుంబాలు నివసిస్తున్న కాలనీ పంచాయతీకి, మున్సిపాలిటీకి చెందకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలో తాగునీరు, రహదారులు, వీధిలైట్లు, రేషన్ దుకాణం, ప్రాథమిక పాఠశాల వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీని మున్సిపాలిటీలో విలీనం చేసి ప్రత్యేక వార్డుగా ప్రకటించాలని కోరారు. ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా డెలిమిటేషన్ చేపడితే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘాల శీను, నారాయణస్వామి, కనుమ దామోదర్, బీఎస్పీ--ఆర్ఎస్పీ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయంగా ఆలోచించాలి




ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ, ప్రతి అంశాన్ని హేతుబద్ధంగా పరిశీలించాలని జన విజ్ఞాన వేదిక (జెవివి) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు సూచించారు. స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ఆయన మాట్లాడారు. సైన్స్‌ను కేవలం పాఠ్యాంశంగా కాకుండా నిత్యజీవితంలో అన్వయించుకోవాలని, ప్రకృతి--పరిసరాల నుంచి విజ్ఞానాన్ని పొందాలని తెలిపారు. మూఢనమ్మకాల కారణంగా సమాజంలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని అధిగమించేందుకు శాస్త్రీయ ఆలోచన అవసరమన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని, సూడో సైన్స్ ప్రచారాన్ని అడ్డుకోవడంలో ప్రజలను చైతన్యపరచాలని కోరారు. రాజ్యాంగంలోని 51-ఏ అధికరణం స్ఫూర్తితో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి, రాంప్రసాద్, మేరీ వరకుమారి, వేణుగోపాల్, నాగేంద్రకుమార్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.లోకేష్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత గణేష్ విగ్రహాల పంపిణీ

## పర్యావరణ పరిరక్షణతోనే పండుగ వేడుకలు
## కె. చంద్రకళ, జోనల్ కమిషనర్, శంషాబాద్ జోన్

**అరుణ ప్రభ -- శంషాబాద్ జోన్, సెప్టెంబర్ 11**



శంషాబాద్: జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని శంషాబాద్ బస్టాండ్ వద్ద పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో పర్యావరణహిత గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. శంషాబాద్ జోనల్ కమిషనర్ కుమారి కె. చంద్రకళ, శంషాబాద్ సర్కిల్-18 డిప్యూటీ కమిషనర్ బి. సుమన్ రావు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ, శంషాబాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రతినిధి నాగరాజ్ యాదవ్ సమన్వయంతో చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి, ఇతర పర్యావరణహిత పదార్థాలతో తయారు చేసిన గణేష్ విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి కాలుష్యాన్ని నివారించేందుకు పర్యావరణహిత విధానాలను పాటించాలని, పరిశుభ్రమైన మరియు పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రతినిధి నాగరాజ్ యాదవ్ను అధికారులు అభినందించారు. ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకుందాం" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# శంషాబాద్‌లో ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

## మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు

**అరుణ ప్రభ -- శంషాబాద్ జోన్ సెప్టెంబర్ 11**

లిశంషాబాద్:లి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లిఐదు రూపాయల భోజనం (ఇందిరమ్మ క్యాంటీన్)లి ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి లిదుద్దిళ్ల శ్రీధర్‌బాబులిను కోరుతూ ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లివనంపల్లి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి లిలినర్రా గిరిలి మంత్రిని మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి జీవనోపాధి కోసం వేలాది మంది వలస కార్మికులు శంషాబాద్‌కు వచ్చి నివసిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ లేబర్ అడ్డాల వద్ద ఉపాధి లభించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. శంషాబాద్‌లో పెద్ద సంఖ్యలో కార్మికులు నివసిస్తున్న నేపథ్యంలో వారికి తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించేందుకు అంబేద్కర్ చౌరస్తా వద్ద లిఐదు రూపాయల భోజనం క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలనిలి మంత్రి శ్రీధర్‌బాబును కోరినట్లు తెలిపారు. వినతిని సానుకూలంగా స్పందించిన మంత్రి లిశ్రీధర్‌బాబులి, శంషాబాద్‌లో ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.



# శివ పరాశక్తి పీఠంలో ఘనంగా అమావాస్య విశేష పూజలు

## పంచామృతాభిషేకాలు.. అన్నాభిషేకం.. సప్తహారతులతో ఆధ్యాత్మిక శోభ.



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11 (అరుణప్రభ): అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శివ పరాశక్తి పీఠంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మనోహర్ రాజు గురూజీ ఆధ్వర్యంలో పరమశివునికి వివిధ రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నమక చమకం ల మంత్రోచ్చారణ పఠనము తో గొల్లపల్లి కి చెందిన బుగ్గ కృష్ణమూర్తి శర్మ శివలింగానికి అభిషేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించడంతో పాటు బిల్వదళాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అభిషేకాలు చేశారు. వేదమంత్రోచ్చారణలు, శివనామస్మరణ మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగడంతో పీఠం ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

**ప్రత్యేక ఆకర్షణగా అన్నాభిషేకం.**

శివ పరాశక్తి పీఠంలో ప్రతి అమావాస్య రోజున నిర్వహించే అన్నాభిషేకం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ ఆనవాయితీలో భాగంగా శుక్రవారం కూడా పరమశివునికి ఘనంగా అన్నాభిషేకం నిర్వహించారు. అన్నంతో స్వామివారిని అలంకరించి చేసిన అభిషేకం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

**కనులపండువగా సప్తహారతులు.**

అభిషేకాలు, ప్రత్యేక పూజల అనంతరం పరమశివునికి సప్తహారతులు సమర్పించారు. హారతుల సమయంలో పీఠం ప్రాంగణమంతా ఓంకార నాదాలు, శివనామస్మరణతో మార్మోగింది. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.

**భక్తులకు అన్నప్రసాద వితరణ.**

పూజా కార్యక్రమాల అనంతరం పీఠానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి పీఠాధిపతుల ఆశీస్సులు పొందారు. అమావాస్య సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలతో పీఠం పరిసర ప్రాంతాల్లో భక్తి, ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మనోహర్ రాజు గురూజీ మాట్లాడుతూ, అమావాస్య పర్వదినాన శివుని ఆరాధించడం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ శివ పరాశక్తి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## భద్రత బందోబస్తు కోసం ఆన్‌లైన్ ఇంటిమేషన్.

**శ్రీమతి స్నేహ మెహ్రా, జిల్లా ఎస్పీ, వికారాబాద్.**



వికారాబాద్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నాము. వినాయక విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అవసరమైన భద్రత, బందోబస్తు మరియు ఇతర పోలీస్ ఏర్పాట్లను సమర్థవంతంగా ప్రణాళిక చేయడానికి గణేష్ నిర్వాహకులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఇది పోలీస్ శాఖకు ముందస్తు సమాచారం అందించేందుకు ఉద్దేశించిన ఆన్‌లైన్ ప్రక్రియ. ఆన్‌లైన్ అప్లికేషన్ పూర్తి చేసే విధానానికి సంబంధించిన డెమో వీడియోను వీక్షించి, అందులో సూచించిన విధంగా ప్రతి గణేష్ ఉత్సవ నిర్వాహకుడు తమ వినాయక విగ్రహానికి సంబంధించిన ఆన్‌లైన్ ఇంటిమేషన్‌ను పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. "మీ సమాచారం మా ముందస్తు ప్రణాళిక మీ ఉత్సవాలకు మరింత భద్రత."

## 373 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ.

**ప్రభుత్వం అందించిన యూనిఫామ్‌లను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు.**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 373 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తుల (యూనిఫామ్)ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరుడు, సర్పంచ్ ఎనగందుల నర్సింహులు, ఉపసర్పంచ్ బండారి బాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల మనోహరాచార్యులు, మండల విద్యాధికారి గాలిపల్లి కృష్ణహరి చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఏకరూప దుస్తుల పంపిణీ.

**ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి.**



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు 2026--27 విద్యా సంవత్సరానికి అందిస్తున్న ఏకరూప దుస్తులను నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకునూరు చంద్రశేఖర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య హాజరై విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన పౌష్టికాహారం అందిస్తుండగా, వారంలో మూడు రోజులు కోడిగుడ్డుతో కూడిన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ నెల నుంచి విద్యార్థులకు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచారని సర్పంచ్ గుర్తుచేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఈ విద్యా సంవత్సరంలో నారాయణపూర్ పాఠశాలను మండలంలోనే కాకుండా జిల్లాలోనూ ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం, గ్రామపంచాయతీ, గ్రామస్తుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. పాఠశాలకు అవసరమైన ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రాజు, వి. తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, ప్రశాంత్, ఆనందం, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తీరుపై కాంగ్రెస్ పార్టీ నేతల నిరసన.

ఎల్లారెడ్డిపేట, అరుణప్రభ. బీఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును కాంగ్రెస్ నాయకులు తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నరసయ్య, హరిదాస్ నగర్ సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి, మేడిపల్లి రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊడుగుల సురేందర్, ఎడ్ల రాజ్ కుమార్, మూర్తి వెంకటేష్, బండారి బాల్ రెడ్డి, గంట వెంకటేష్ గౌడ్, నంది కిషన్, ద్యాగం నారాయణ, ఉప్పుల రవి, గుల్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, గుర్రవేణి రాజయ్య, చెరుకు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల కొరకే ప్రజా దర్బార్

గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అర్హులై ఉండి పెన్షన్లు లేని వారు సచివాలయాల్లో పెన్షన్ల కొరకు పేర్లు నమోదు చేసుకోవాలని సర్వర్ సక్రమంగా పనిచేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయని దీని గురించి ప్రభుత్వానికి తెలియజేస్తామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు . గూడూరు పట్టణంలోని గ్రా 4 కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రత్యేకంగా మహిళా ప్రజాదర్బార్ నిర్వహించారు .ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం పలు గ్రామాల మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేస్తూ అర్జీలు సమర్పించారు. కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ నిర్వహించామని స్పందన బాగుందని రోడ్లు కాలువలు పలు సమస్యలు మహిళలు తెలియజేశారని వాటిఅన్నిటిని పరిష్కరిస్తామని తెలిపారు. కోట ఎస్సీ హాస్టల్ మూసివేయడంతో విద్యార్థులను చిల్లకూరు నాయుడుపేట గురుకుల పాఠశాల పంపించారని వసతులు సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు తెలియజేశారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కి సమస్యను తెలియజేస్తామని అన్నారు. ఒంటరి మహిళ



పెన్షన్ కొరకు 50 సంవత్సరాల దాటిన వారికి అని ప్రభుత్వం నిబంధన విధించిందని అయితే చాలామంది 50 సంవత్సరాలు లోపే ఒంటరి మహిళలు ఉన్నారని ఈ సమస్య గురించి ముఖ్యమంత్రితో చర్చిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో అరుణకుమారి ,పలు శాఖల అధికారులు టిడిపి నాయకులు మట్టం శ్రావణి, లీలావతి ,భారతి, శ్రీదేవి ,కల్పన, సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత



ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఉపాధ్యాయుడి బాధ్యత అని ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న సెంట్రల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. 2025లో 11 మంది విద్యార్థులతో ఉన్న పాఠశాలలో ప్రస్తుతం 55 మంది విద్యార్థులు ఉండేలా చేర్పులు చేపట్టడాన్ని ఆయన అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు నిమ్మల హేమంత్ బాబు పట్టుదలతో చేపట్టిన కృషిని ప్రత్యేకంగా ప్రశంసించి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆర్డీవో సూచించారు. పాఠశాలకు అవసరమైన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధిని గుర్తించి మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించిన ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్‌ను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ అందిస్తున్న కరాటే మాస్టర్ శిరిపి వెంకటేశులును ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నళిని, అహిష, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## వారానికి ఐదు రోజుల పని దినం అమలు చేయాలి

ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ధర్మవరంలోని వివిధ బ్యాంకుల ఉద్యోగులు శుక్రవారం సమ్మె చేపట్టి ర్యాలీ నిర్వహించారు. సుదర్శన్ కాంప్లెక్స్‌లోని యూనియన్ బ్యాంకు వద్ద నుంచి పలు కూడళ్ల మీదుగా ర్యాలీ సాగింది. అనంతరం ఆఫీసర్ అసోసియేషన్ ప్రాంతీయ కార్యదర్శి విష్ణువర్ధన్, ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రాజశేఖర్, యూఎఫ్‌బీయూ పట్టణ కన్వీనర్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2015లో కుదిరిన ఒప్పందం ప్రకారం రెండో, నాలుగో శనివారాల సెలవులతో పాటు అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలని కోరారు. 2024 మార్చి 8న కుదిరిన వేతన ఒప్పందంలో పరిష్కారం కాని అంశాలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 28 నుంచి 30 వరకు సమ్మె, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే అక్టోబరు 26 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. సమ్మె రోజుల్లో బ్యాంకు శాఖలు మూతపడి సేవలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బహుజన ఉద్యోగుల న్యాయభేరిని జయప్రదం చేయాలి



ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) సెప్టెంబరు 12న ధర్మవరంలో నిర్వహించనున్న సత్యసాయి జిల్లా బహుజన ఉద్యోగుల న్యాయభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్. నారాయణ నాయక్ పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, బహుజనులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, బీసీలకు చట్టసభల్లో 44 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. బహుజన వర్గాలకు సామాజిక న్యాయం జరిగే వరకు రిజర్వేషన్ల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ మావిటి శ్రీరాములు, సి. చింతన్న, కోట్ల నారాయణస్వామి, చెరుకూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా బీపేట రాజ్‌కుమార్

## నియామక ఉత్తర్వులు అందజేసిన ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ డీఎం రవీందర్‌రెడ్డి.



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11 (అరుణప్రభ): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన బీపేట రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంబంధిత అధికారులు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, వివక్ష, సామాజిక వివక్షకు సంబంధించిన అంశాలను పర్యవేక్షించడం, బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయం, పరిహారం తదితర అంశాల అమలును పరిశీలించడం వంటి బాధ్యతల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్తో పాటు జిల్లాలోని శాసనసభ్యులు, సంబంధిత అధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలో సభ్యునిగా బీపేట రాజ్‌కుమార్‌కు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నియామక ఉత్తర్వుల అనంతరం శుక్రవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ డీఎం రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా రాజ్‌కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా స్థాయి కమిటీలో సభ్యునిగా అవకాశం కల్పించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లి, వారికి చట్టపరంగా అందాల్సిన హక్కులు, రక్షణ, సంక్షేమ పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు బీపేట రాజ్‌కుమార్ నియామకం పట్ల ఎల్లారెడ్డిపేటకు చెందిన పలువురు ప్రజలు, సామాజిక సంఘాల ప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# లడ్డూ విజయాల్లో 'సోను భాయ్' హవా

## లడ్డు వేలంలో సోను భాయ్ కు ప్రత్యేక గుర్తింపు గణేశ్ ఉత్సవాల్లో వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు.. 7 సార్లు లడ్డూ విజేతగా ప్రచారం

సెప్టెంబర్ 11, అరుణప్రభ....గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలం అంటేనే ఉత్కంఠకు, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో హరి బౌలి డివిజన్‌కు చెందిన సోను భాయ్ (రాకేష్ గైక్వాడ్) వరుస లడ్డూ విజయాలతో ప్రత్యేకంగా వినిపిస్తోంది. గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార పోస్టర్‌లో 2019, 2020, 2021, 2022, 2023, 2024 సంవత్సరాల్లో లడ్డూ విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే 2025లో లడ్డూ మరియు డబుల్ హ్యాట్రిక్‌తో కలిపి 7 సార్లు విజేతగా, మొత్తం రూ.1,72,000 విలువైన విజయాన్ని నమోదు చేసినట్లు పోస్టర్‌లో ప్రచురించారు. భక్తి, సేవా కార్యక్రమాలతో పాటు గణేశ్ ఉత్సవాల్లో చురుకైన భాగస్వామ్యంతో సోను భాయ్ గుర్తింపు పొందుతున్నారని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. వరుసగా లడ్డూ వేలాల్లో విజయాలు సాధించడం తనకు గర్వకారణమని, గణనాథుడి ఆశీస్సులుగానే భావిస్తున్నాననే సందేశాన్ని ఆయన అనుచరులు వ్యక్తం చేస్తున్నారు.ఒక్కసారి కాదు వరుస విజయాలు! లడ్డూ వేలంలో సోను భాయ్ కు ప్రత్యేక గుర్తింపు ఆ గణనాథుని ఆశీస్సులతో అన్నిటా విజయం సాధించాలని రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో హరిబౌలి డివిజన్ లో టిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా అన్నారు.




# శ్రీ రాజా రాజేశ్వరి అమ్మవారికి కుంకుమ అభిషేకం

గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): గూడూరు పట్టణంలోని జడ్పీ హైస్కూల్ రోడ్డు లో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి 1008 కేజీల కుంకుమతో అభిషేకం ఘనంగా నిర్వహించారు . శ్రావణమాసం శుక్రవారం అమావాస్య సందర్భంగా గూడూరు పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి వారి దేవస్థానంలో అమ్మవారికి 1008 కేజీల కుంకుమతో అభిషేకం వైభవంగా నిర్వహించారు .అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులు భారీగా హాజరై



అమ్మవారి అభిషేకాన్ని తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించారు ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ శ్రీ కంటి రామ్మోహన్ రావు ,పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవస్థాన కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.




# స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు పటిష్ట ప్రణాళికలు

ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) : 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో శాఖల వారీగా పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని ఆర్డీవో రామభూపాల్ రెడ్డి తెలిపారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా జిల్లా స్థూల దేశీయోత్పత్తి (డీజీడీపీ), మండల స్థూల దేశీయోత్పత్తి (ఎంజీడీపీ)పై ధర్మవరం నియోజకవర్గంలోని డివిజన్, మండల స్థాయి అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పహేలే ఇండియా ప్రతినిధులు శిక్షణ అందించారు. 2047 లక్ష్య సాధనకు ప్రతి శాఖ చేపట్టాల్సిన కార్యక్రమాలు, రూపొందించాల్సిన ప్రణాళికలపై అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గుంపుల గ్రామపంచాయతీ, మహిళా సంఘాల భవనాలకు ముగ్గు

## గ్రామ అభివృద్ధిలో భవనాల పాత్ర కీలకం.. సర్పంచ్ నాతాల పద్మమ్మ

చివ్వెంల, సెప్టెంబరు 11: సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, మహిళా సంఘాల భవనాలకు ముగ్గు పోసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాతాల పద్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాతాల పద్మమ్మ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ భవనం గ్రామ పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, గ్రామ అభివృద్ధి పనులపై చర్చించడం, ప్రజలకు అవసరమైన సేవలను అందించడం వంటి అనేక కార్యక్రమాలు గ్రామపంచాయతీ ద్వారా జరుగుతాయని వివరించారు. అదేవిధంగా మహిళా సంఘాల భవనం గ్రామంలోని మహిళల ఐక్యత, ఆర్థికాభివృద్ధికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, పొదుపు, రుణాలు, మహిళల సంక్షేమానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళలు భవనాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. గ్రామపంచాయతీ, మహిళా సంఘాల భవనాలు కేవలం నిర్మాణాలు మాత్రమే కాకుండా గ్రామ ప్రజల అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వేదికలుగా ఉపయోగపడాలని సర్పంచ్ పేర్కొన్నారు. భవనాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వాటి నిర్వహణలో గ్రామ ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏసోబు, వార్డు సభ్యులు జానీ పాషా, చందా వెంకటమ్మ, పచ్చిపాల మహిమ, భగవంతాచారి, సుప్రజ, సంధ్య, రామనర్సమ్మ, ఏఈ రాహుల్, సీసీ సైదులు, సంఘబంధం అధ్యక్షురాలు స్వాతి, వీఏఓ పిట్ట ఇందిరమ్మ, కార్యదర్శి బాబు పాల్గొన్నారు. అలాగే నాతాల అనంతరెడ్డి, నాతాల శేఖర్‌రెడ్డి, బండి లింగారెడ్డి, నాతాల లింగారెడ్డి, నాతాల సైదిరెడ్డి, రానబోతు సైదిరెడ్డి, రానబోతు వెంకటరెడ్డితో పాటు పలువురు గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యపై తక్షణమే స్పందిస్తున్న బండి శ్రీరాములు

సెప్టెంబర్ 11, అరుణ ప్రభ... మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పీర్జాదిగూడ పరిధిలోని శివ సాయి నగర్ కాలనీ లో గత కొంతకాలంగా విద్యుత్ వైర్లకు అంతరాయంగా ఏర్పడిన చెట్ల కొమ్మలను తీసివేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేసినారు తక్షణమే స్పందించిన బండి శ్రీరాములు విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలని సంబంధిత అధికారులతో మాట్లాడి చెట్ల కొమ్మలని తీసివేయించారు. పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జలంధర్ రెడ్డి, నరసింహారావు,పసుపుల రాజు యాదవ్ కాలనీ సభ్యులు మరియు వార్డ్ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మనోహరాచారికి సన్మానం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11 (అరుణప్రభ): ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మనోహరాచారి ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనుగందుల నరసింహులు, ఉప సర్పంచ్ బంధారపు బాల్‌రెడ్డి మనోహరాచారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యా రంగంలో చేస్తున్న సేవలను వారు ప్రశంసించారు. కార్యక్రమంలో



పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొని మనోహరాచారికి అభినందనలు తెలిపారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శనివారం, సెప్టెంబరు 12, 2026

## రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్



అరుణ ప్రభ పాలకుర్తి సెప్టెంబర్ పాలకుర్తి నియోజకవర్గం అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తో, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## మట్టి గణపతుల తయారీపై విద్యార్థులకు ప్రోత్సాహం

ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని పూజించాలని మోడల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ సూచించారు. వినాయక చవితి సందర్భంగా విద్యార్థులకు బంకమట్టిని పంపిణీ చేసి గణపతి ప్రతిమలను తయారు చేయించారు. విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను పరిశీలించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. వినాయక చవితి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మంది రోగులు, సహాయకులు, గర్భిణులకు భోజన ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు, స్వీట్లు వైద్యులు, సిబ్బంది చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నామా ప్రసాద్ మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా ఆశీస్సులతో, దాతల సహకారంతో గాంధీనగర్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి కార్యక్రమానికి దాతలుగా సహకరించిన కీర్తిశేషులు ఎర్రమల కృష్ణమూర్తి, ఆయన కుమారుడు చెన్నప్పకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ దీపేంద్ర నాయక్ మాట్లాడుతూ సేవా సమితి కార్యక్రమాలు రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వారికి వరంలా మారాయని అన్నారు. కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే డి ఎస్ సిని పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి



అరుణ ప్రభ పాలకుర్తి సెప్టెంబర్ పాలకుర్తి మండలం కేంద్ర ప్రభుత్వం చేపిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేని వావిలాల వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీ ప్రవళిక పరిశీలించి మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా గ్రామానికి ఒక వాలంటీర్ ను పెట్టడం జరిగిందని,ప్రతీ ఒక్క సర్వే సబ్ నంబర్ కి వెళ్ళి రైతు పంట పొలం లో ఏ పంట వేశారో, ఫోటో తీసి ఆన్లైన్ చెయ్యవలసి ఉంటదని,దాని వల్ల రైతులు పండించిన పంటలు అమ్ముకోవడం,పంటలకు అవసరమైన ఎరువులు సబ్సిడీలతో కొనుగోలు చేసుకోవడం సులభంగా జరుగుతుందని,ఈ సర్వేలో భాగంగా రైతు దొంగరి మహేందర్ వేసిన వరి పంటకి వచ్చిన తెగులు,చీడపీడల నివారణకు సరైన మందులు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ సర్వేయర్ ముస్కు సందీప్,రైతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

అరుణప్రభ మహబూబాబాద్, సెప్టెంబర్ 11 పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ మరియు మదర్ థెరిస్సా సెంటర్ వద్ద ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు . మట్టి విగ్రహాల వినియోగం ద్వారా నీటి వనరుల కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్ మున్సిపల్ కమిషనర్ ఎం. వినోద్ కుమార్ స్థానిక వార్డు కౌన్సిలర్లు అజయ్ సారథి రెడ్డి బోడా రవికుమార్ ముత్యం వెంకన్న 19వ వార్డు కౌన్సిలర్ చిదురాల అరుణ దిలీప్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, దండే శ్రీహరి డీఎంసీ విజయ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు.



## వినాయక విగ్రహాల తరలింపునకు అడ్డుగా చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు.

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, సెప్టెంబర్ 11: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని గొల్లపల్లి--కోరుట్లపేట ప్రధాన రహదారిపై చెట్ల కొమ్మలు, కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి మధ్యలోకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు, కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను పైకి సరిచేయాలని కోరుతున్నారు. వినాయక చవితి సందర్భంగా భారీ వినాయక విగ్రహాలను మండపాల వద్దకు తరలించే సమయంలో రహదారిపై ఉన్న చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగల కారణంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. భారీ విగ్రహాలు తరలించే క్రమంలో విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గణేష్ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని, కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సురక్షితంగా పైకి సరి చేయాలని గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు ఆర్అండ్‌బీ, గ్రామపంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని కోరారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు



ధర్మవరం, సెప్టెంబరు 11; (అరుణ ప్రభ న్యూస్) మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ధర్మవరం ×× టౌన్ సీఐ జయ నాయక్ హెచ్చరించారు. పట్టణంలో పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.20 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఇకపై కూడా ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ జయ నాయక్ స్పష్టం చేశారు.





## పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

అరుణ ప్రభ పాలకుర్తి సెప్టెంబర్ పాలకుర్తి :శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాంతపూజలు విశేషాలంకరణ. శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, విశ్వక్ సేన్ చౌదరి దంపతులు, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం,నాగరాజు, సునీల్, సంతోష్,శ్యాం, ఆలయ సిబ్బంది సరోజన, రాములు, రమేష్,భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వాహకులతో రేపు పోలీసుల సమావేశం

### మండప కమిటీ నుంచి ఐదుగురు తప్పనిసరిగా హాజరు కావాలి



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, సెప్టెంబర్ 11: వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటులో నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు సీఐ, ఎస్ఐ తెలిపారు. సెప్టెంబర్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే ఈ సమావేశానికి సిరిసిల్ల డీఎస్పీ కె. నాగేంద్ర చారి హాజరై గణేష్ మండపాల ఏర్పాటు, భద్రతా చర్యలు, పోలీసుల సూచనలు తదితర అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించనున్నారు ప్రతి గణేష్ మండప కమిటీ నుంచి ఐదుగురు సభ్యులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని పోలీసులు సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి, వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశాన్ని గణేష్ మండప నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ, ఎస్ఐ లువిజ్ఞప్తి చేశారు.

## ప్రజల సమస్యపై తక్షణమే స్పందిస్తున్న బండి శ్రీరాములు



సెప్టెంబర్ 11, అరుణ ప్రభ... మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పిర్జాదిగూడ పరిధిలోని శివ సాయి నగర్ కాలనీ లో గత కొంతకాలంగా విద్యుత్ వైర్లకు అంతరాయంగా ఏర్పడిన చెట్ల కొమ్మలను తీసివేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేసినారు తక్షణమే స్పందించిన బండి శ్రీరాములు విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలని సంబంధిత అధికారులతో మాట్లాడి చెట్ల కొమ్మలని తీసివేయించారు. పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జలంధర్ రెడ్డి, నరసింహారావు,పసుపుల రాజు యాదవ్ కాలనీ సభ్యులు మరియు వార్డ్ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాల పంపిణీలి

### మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం : డిప్యూటీ కమిషనర్ ఏ.శైలజ



సెప్టెంబర్ 11, అరుణ ప్రభ.... మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలను బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులకు డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ పంపిణీ చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం మరియు కాలుష్య నియంత్రణ మండలి నుంచి బోడుప్పల్ సర్కిల్‌కు మొత్తం 4,932 పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలు అందాయి. వీటిలో 8 అంగుళాల విగ్రహాలు 3,933, 12 అంగుళాల విగ్రహాలు 666, 15 అంగుళాల విగ్రహాలు 333 ఉన్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ాజెవీ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మేడిపల్లి ప్రాంతాల కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సౌకర్యార్థం రేపు ఉదయం 9:30 గంటల నుంచి పీర్జాదిగూడ కౌన్సిల్ హాల్‌లో పర్యావరణహిత మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. సంబంధిత కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పర్యావరణహిత గణేష్ విగ్రహాలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలని అధికారులు కోరారు.

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పర్యావరణహిత మట్టి గణపతి ప్రతిమల పంపిణీ




**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్**

అరుణప్రభ మహబూబాబాద్, సెప్టెంబర్.11 శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో మట్టి గణపతి ప్రతిమలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా, రసాయన రహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రమాదకర రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించి నీటి మూలాలను, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టిక్, రసాయన విగ్రహాల వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి శ్రీజ, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11 (అరుణప్రభ): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో మట్టి గణపతుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల సూచనలతో విద్యార్థులు మట్టితో వివిధ ఆకారాల్లో అందమైన గణపతి విగ్రహాలను స్వయంగా తయారు చేసి, వాటిని పూలతో అలంకరించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి హాని కలగదని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అఖిలభారత యువజన సమాఖ్య (AIYF) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పి శివకుమార్ గౌడ్ ఎన్నిక

తుర్కయంజాల్,అరుణ ప్రభ: అఖిలభారత యువజన సమాఖ్య (AIYF) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 8 నుండి 10 వరకు యాదగిరిగుట్టలో నిర్వహించబడ్డాయి.ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో AIYF రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పి శివకుమార్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి కుటుంబ రాజకీయ నేపథ్యం లేకుండా విద్యార్థి సంఘంలో చేరి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పనిచేసిన అనుభవం మరియు పోరాట ఉద్యమాలు ద్వారా ఎంతోమంది విద్యార్థుల సమస్యలు పరిష్కరించానని వారు తెలిపారు.అదేవిధంగా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శిగా బాధ్యత చేపట్టిన తర్వాత అనేకమైన యువజన సమస్యలపై, ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నానని, యువజన సంఘం బలోపేతం కోసం జిల్లాలోని అన్ని మండలాలు తిరిగి బలమైన కమిటీలు వేసి నాయకత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లడంలో ప్రముఖ పాత్ర వహించానని ఆయన అన్నారు.విద్యార్థులకు యువకులకు సంబంధించిన డ్రగ్స్,గంజాయికి వ్యతిరేకంగా కార్యక్రమాలు,యువత చెడదారి పట్టకుండా క్రీడలు మానసిక ఉల్లాసం వైపు మళ్లించేలా క్రికెట్ టోర్నమెంట్లు వ్యాసరచన పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. యాదగిరిగుట్టలో జరిగిన ఈ రాష్ట్ర మహాసభలలో తనపై నమ్మకం ఉంచి వివిధ జిల్లాల ప్రతినిధులు తనను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున విద్యార్థి, యువకుల, మహిళాల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తానని,రాష్ట్ర వ్యాప్తంగా +జుచీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని వారు తెలియజేశారు.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,తనకు సహకరించిన విద్యార్థి యువజన నాయకులకు మరియు సిపిఐ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు



# వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం





జగదేవపూర్: అన్నదానం మహాదానమని వాసవి సేవా సమితి సభ్యులు అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని కూరగాయల అంగడి బజారు వద్ద జగదేవపూర్ ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య అన్నదాన సేవా సమితి సభ్యుల సహకారంతో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో పవిత్రమైన కార్యక్రమమన్నారు. అమావాస్య రోజున అన్నదానం చేయడం ద్వారా పుణ్యఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. అన్నదానం ద్వారా ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. జగదేవపూర్‌లో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బ శ్రీనివాసరావు, పెద్ది శ్రీనివాస్, వల్లాల వెంకటేష్, మడిపడిగే శేఖర్, చిగుళ్లపల్లి వెంకటేశం, జూలకంటి కృష్ణమూర్తి, జూలకంటి భాస్కర్, అమర రామ్ నివాస్, అయిత వెంకటేశం, తాటి శంకర్, బుద్ధ లక్ష్మీనరసయ్య, బుద్ధ వెంకటేశం, బుద్ధ రాములు, రావికంటి బాలనర్సయ్య, అయిత విట్టలేష్, అయిత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 'నాణ్యమైన కరెంటు ఏదీ?'.. రహదారిపై భగ్గుమన్న రైతన్నలు

**రేవంత్ సర్కారు తీరుపై రైతులు, భారాస శ్రేణుల కన్నెర్ర**

**జాతీయ రహదారి దిగ్బంధం.. భారీగా నిలిచిన వాహనాలు**

**అధికారుల హామీకి ససేమిరా.. ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు**







కౌడిపల్లి ఆగష్టు 10 (అరుణ ప్రభ) వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ రైతులు, భారాస శ్రేణులు కదం తొక్కారు. రేవంత్ రెడ్డి సర్కారు చేతకాని పాలన సాగిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ జాతీయ రహదారి దిగ్బంధనానికి దిగారు. కౌడిపల్లి మండలం వెంకటరావుపేట గేటు వద్ద 765-డీ జాతీయ రహదారిపై భారాస మండల అధ్యక్షుడు రామాగౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ రాస్తారోకో చేపట్టారు. విద్యుత్ అధికారులు ఘటనాస్థలికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించేది లేదని రహదారిపైనే భీష్మించుకు కూర్చోవడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించి, కాసేపు ఉద్రిక్తత నెలకొంది.

**నచ్చజెప్పినా వినకపోవడంతో..**

రాస్తారోకోతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో.. సమాచారం అందుకున్న నర్సాపూర్ సీఐ రంగా కృష్ణ, విద్యుత్ శాఖ ఏడీ రాఘవేందర్‌రావు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. రైతుల పక్షాన ఆందోళన చేస్తున్న భారాస నాయకులతో చర్చలు జరిపారు. సమస్య పరిష్కారం నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆందోళనకారులు ససేమిరా అనడంతో పాటు, నిరసనను మరింత ఉద్ధృతం చేశారు. ప్రయాణికులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న పోలీసులు.. వెంటనే చొరవతీసుకుని నిరసనకారులను అక్కడినుంచి చెదరగొట్టారు. అనంతరం స్తంభించిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించారు.



# చెల్లింపుల రంగంలో మరో విప్లవం

## యూపీఐ తర్వాత..

## ఏఐతో చెల్లింపుల దిశగా భారత్

న్యూఢిల్లీ: భారత డిజిటల్ చెల్లింపుల రంగం మరో కీలక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే చిన్న దుకాణం నుంచి పెద్ద వాణిజ్య సంస్థ వరకు యూపీఐ విస్తరించగా, ఇప్పుడు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థల ద్వారా వినియోగదారుల తరపున చెల్లింపులు నిర్వహించే విధానంపై దృష్టి పడింది. ఆగస్టు 2026లో యూపీఐ ద్వారా 24,509 మిలియన్ లావాదేవీలు జరిగినట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ తక్షణ డిజిటల్ లావాదేవీల్లో దాదాపు సగం పరిమాణాన్ని యూపీఐ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక ఏఐ ఆధారిత డిజిటల్ సహాయకులు వినియోగదారుల తరపున చిన్న చెల్లింపులు చేసే విధానానికి అవసరమైన గుర్తింపు, అనుమతి వ్యవస్థపై ఎన్‌పీసీఐ పనిచేస్తోంది. భవిష్యత్తులో కిరాణా కొనుగోలు వంటి చిన్న లావాదేవీల నుంచి మరింత క్లిష్టమైన కొనుగోళ్ల వరకు ఏఐ ఆధారిత చెల్లింపులు విస్తరించే అవకాశం ఉంది.

**వ్యాపారులకు కొత్త అవకాశం**

ఏఐ ఆధారిత చెల్లింపులు విస్తరిస్తే వ్యాపార సంస్థలకు ఆటోమేటెడ్ కొనుగోళ్లు, వ్యక్తిగతీకరించిన ఆఫర్లు, కస్టమర్ నిర్వహణ వంటి కొత్త అవకాశాలు ఏర్పడవచ్చు.

# పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, సెప్టెంబర్ 11: ఎస్ఐ, కానిస్టేబుల్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు శనివారం (12-09-2026) ఉదయం 8:30 గంటలకు సిరిసిల్ల పట్టణంలోని లహరి బ్యాంకెట్ హాల్‌కు హాజరు కావాలని ఎస్పీ ఒక ప్రకటనలో సూచించారు.సదస్సులో స్ట్రెస్ మేనేజ్‌మెంట్, సబ్జెక్టుల వారీగా నిపుణులచే శిక్షణ, పరీక్షల విధానం, సమయపాలన, పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సన్నద్ధం కావాల్సిన విధానం తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు జిల్లా పోలీస్ శాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి విజయాన్ని అందుకోవాలని ఎస్పీ మహేష్ బి. గితే ఆకాంక్షించారు.



# అంబులెన్స్‌లోనే గర్భిణికి సురక్షిత ప్రసవం

ఎల్లారెడ్డిపేట అరుణప్రభ : 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రసవ వేదనతో బాధపడుతున్న గర్భిణికి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం చేశారు. గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో నివాసం ఉంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాందేవికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది జుమీ చెలిమెల సాయికృష్ణ, పైలట్ నాగరాజు గర్భిణిని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్‌లో బయలుదేరారు. అయితే మార్గమధ్యలో రాందేవికి నొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని గమనించిన సిబ్బంది వెంటనే సమయస్ఫూర్తితో స్పందించారు. అంబులెన్స్‌లోనే అవసరమైన వైద్య సహాయం అందిస్తూ సురక్షితంగా ప్రసవం చేయగా, రాందేవి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపత్కాల సమయంలో సకాలంలో స్పందించి గర్భిణికి సురక్షితంగా ప్రసవం చేసిన 108 అంబులెన్స్ సిబ్బంది సాయికృష్ణ, నాగరాజులను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.




# వేగంగా మారుతున్న కొనుగోలు సంస్కృతి

న్యూఢిల్లీ: కొద్ది నిమిషాల్లో ఇంటి వద్దకే వస్తువులు చేరే వేగవంతమైన వాణిజ్య సేవలు భారతీయుల కొనుగోలు అలవాట్లను వేగంగా మార్చుతున్నాయి. ఒకప్పుడు కూరగాయలు, పాలు, కిరాణా సరుకులకే పరిమితమైన ఈ రంగం ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, సౌందర్య ఉత్పత్తులు, గృహోపకరణాలు, ఫ్యాషన్ తదితర విభాగాలకూ విస్తరిస్తోంది. 2026 జనవరిలో భారత వేగవంతమైన వాణిజ్య రంగం స్థూల వస్తు విలువ సుమారు రూ.11 వేల కోట్లకు చేరినట్లు రెడ్‌సీర్ నివేదిక పేర్కొంది. ఆర్డర్ల సంఖ్య ఏడాది ప్రాతిపదికన సుమారు 95 శాతం పెరిగినట్లు తెలిపింది.

**చిన్న వ్యాపారాలకూ కొత్త అవకాశం**

వినియోగదారులకు వేగంగా సరుకులు అందించేందుకు నగరాల్లో చిన్న నిల్వ కేంద్రాల సంఖ్య పెరుగుతోంది. దీంతో స్థానిక తయారీదారులు, చిన్న బ్రాండ్లు కూడా డిజిటల్ వేదికల ద్వారా వినియోగదారులను చేరుకునే అవకాశం పొందుతున్నారు. అయితే వేగవంతమైన సరఫరా కోసం నిల్వ కేంద్రాలు, సిబ్బంది, రవాణా వ్యవస్థపై భారీగా పెట్టుబడులు అవసరం. అందువల్ల ఈ రంగంలో అసలు పోటీ కేవలం వేగంపైనే కాకుండా లాభదాయకత, నిల్వ నిర్వహణ, సరఫరా సామర్థ్యంపైనా కొనసాగుతోంది.

## చిన్న పట్టణాల్లోనూ బ్రాండెడ్ వ్యాపారాల జోరు

**మెట్రో నగరాలకే పరిమితం కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరణ**

హైదరాబాద్: దేశంలో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతున్న కొద్దీ పెద్ద బ్రాండ్లు తమ వ్యాపారాన్ని మెట్రో నగరాలకే పరిమితం చేయకుండా చిన్న, మధ్యస్థ నగరాల వైపు విస్తరిస్తున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లోనే కనిపించిన అనేక బ్రాండెడ్ దుకాణాలు ఇప్పుడు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ అడుగుపెడుతున్నాయి. ఆన్‌లైన్ కొనుగోళ్ల విస్తరణతో చిన్న పట్టణాల్లోని వినియోగదారులకు కూడా జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లపై అవగాహన పెరిగింది. దీంతో స్థానిక మార్కెట్లలోనూ నాణ్యమైన ఉత్పత్తులు, బ్రాండెడ్ వస్తువులు, మెరుగైన సేవలకు డిమాండ్ పెరుగుతోంది. బ్రాండ్లు చిన్న నగరాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులు, ధరలు, ప్రచార కార్యక్రమాలను రూపొందిస్తున్నాయి. దీంతో కొత్త మార్కెట్లలో అమ్మకాలు పెంచుకునే అవకాశం సంస్థలకు లభిస్తోంది. మరోవైపు చిన్న పట్టణాల్లో మాల్స్, వాణిజ్య సముదాయాలు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు పెరగడం కూడా ఈ ధోరణికి ఊతమిస్తోంది. రహదారి, రవాణా, డిజిటల్ మౌలిక వసతులు మెరుగుపడటంతో వ్యాపార సంస్థలకు కొత్త ప్రాంతాల్లో కార్యకలాపాలు ప్రారంభించడం సులభమవుతోంది. పెద్ద బ్రాండ్ల విస్తరణతో స్థానిక వ్యాపారులకు పోటీ పెరుగుతున్నప్పటికీ, అదే సమయంలో కొత్త అవకాశాలూ ఏర్పడుతున్నాయి. స్థానిక పంపిణీదారులు, సరఫరాదారులు, సేవా సంస్థలకు వ్యాపారం పెంచుకునే అవకాశం లభిస్తోంది.




# చార్మినార్ దగ్గరే ఉన్న వీటిని ఎప్పుడైనా గమనించారా?





చార్మినార్.. ఎన్నిసార్లు చూసినా మళ్లీమళ్లీ చూడాలనిపించే అపురూప కట్టడం. ఎప్పటిలానే మరొక్కసారి వెళ్లాలని ప్లాన్ చేసుకున్నాం. అయితే, ఫ్రెండ్ సలహా మేరకు ఎప్పుడూ వినని, చూడని ప్రదేశానికి వెళ్లాలని అనుకున్నాం. పాతనగరాన్ని సరికొత్తగా సందర్శించాం.

మొదటిది.. అషూర్‌ఖానా. దీన్నే 'బాద్షాహీ అషూర్‌ఖానా' అనీ అంటారు. చార్మినార్ సమీపంలోని మదీనా హోటల్ ఎదురుగా.. ఇమాం హుస్సేన్ అమరవీరుల జ్ఞాపకార్థం గోల్కొండ పాలకుడు ముహమ్మద్ కులీ కుతుబ్ షా ఈ కట్టడాన్ని 1594లో నిర్మించాడు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఈ అషూర్‌ఖానాను గుర్రపుశాలగా ఉపయోగించడం వల్ల కొంత భాగం దెబ్బతిన్నది. 1764-65 ప్రాంతంలో అసఫ్ ఝా-2.. మీర్ నిజాం అలీఖాన్ ఈ స్మారక చిహ్నాన్ని పునరుద్ధరించాడు. ఈ నిర్మాణం అంతా రంగురంగుల మొజాయిక్ టైల్స్‌పై .. ఆకర్షణీయమైన అలంకరణతో ఉంటుంది. ఇక్కడి అద్భుతమైన ఇరానీ చిత్తరువులను ఎంతసేపు చూసినా తనివి తీరదు. కానీ, చిత్రాల పైభాగం కొంచెం పెచ్చులు ఊడి.. నెమ్మదిగా శిథిలావస్థకు చేరుకుంటున్నది. వాటిని సంరక్షించే బాధ్యతను ఎవరైనా తీసుకుంటే బాగుండు.. అనిపించింది. బహదూర్ రషీద్ ఈ చిహ్నాన్ని పునరుద్ధరించి.. 'ఆలం'ను ప్రతిష్ఠించాడు. అప్పటినుంచీ ఇక్కడ మత ఆచారాలు కొనసాగుతూ వస్తున్నాయట. ప్రతీ గురువారం ప్రత్యేక సభ ఏర్పాటు చేస్తారిక్కడ. ఏటా మొహర్రం (పీర్ల పండుగ) నాడు భక్తులంతా భారీ సంఖ్యలో అషూర్ ఖానాను సందర్శిస్తారు.

## దొరకని వస్తువా?

అషూర్‌ఖానా విశేషాలు మదిలో నెమరు వేసుకుంటూ, వీధి షాపింగ్‌కు నడక సాగించాం. ఎన్నో ఏళ్లుగా చార్మినార్ చుడీ బజార్, రంజాన్ నైట్ బజార్‌లో షాపింగ్ చేసినా కలగని సంతోషం.. ఈ వీధి షాపింగ్‌లో కలిగింది. మదీనా నుంచి చార్మినార్ కంటే ముందే ఉన్న మసీద్ వరకూ.. రోడ్లకు ఇరువైపులా పాత సామాన్లు అమ్మే దుకాణాలు చూడగానే మతిపోయింది. ఎందుకంటే.. అక్కడ దొరకని వస్తువు లేదు. కొంటామా, లేదా? అన్న విషయం పక్కన పెడితే.. ఆ వస్తువులను చూస్తుంటేనే కన్నుల పండువగా అనిపించింది. పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో ఉండే ఏసీ చల్లదనాలకు బదులు చిరు చెమటలు, ఫిక్స్‌డ్ రేట్లకు బదులు సరదా బేరసారాలు.. ఆకాశాన్నంటే ఖరీదు కాకుండా, నేల టికెట్ ధరలకే నచ్చిన వస్తువు సొంతం చేసుకోవచ్చు. అయితే ఇక్కడున్నవన్నీ కొత్తవి కాదు. కొన్ని వాడేసిన వస్తువులు. మరికొన్ని అగ్గువకు దొరికే మామూలు వస్తువులు. ఇంకొన్నేమో కార్లలో వచ్చి కొనుక్కెళ్లే యాంటిక్ వస్తువులు. ఒకటా, రెండా చెప్పడానికి. దునియా సామానంతా అక్కడే ఉంది. నేను, నా స్నేహితురాలు మాకు నచ్చిన యాంటిక్‌లా కనిపించే ఇత్తడి, పింగాణీ సామాన్లు కొనుక్కుని ముందుకు సాగాం.

## మట్టి పరిమళం

ఇంతలో ఒక అత్తరు దుకాణం మా నడకను ఆపేసింది. 'మట్టి వాసన కలిగిన అత్తరు ఓల్డ్ సిటీలో దొరుకుతుంది' అని ఒక స్నేహితుడి ద్వారా విని, ఆ దుకాణం ఓనర్‌ను అడిగాం. వెంటనే అతను ఆ అత్తరు ప్రత్యేకత, దాని పుట్టు పూర్వోత్తరాలు చెప్పాడు. 'పెట్రిచోర్' అంటే ఆహ్లాదకరమైన వాసన. ఇది తొలకరి తర్వాత వచ్చే మట్టి పరిమళాన్ని గుర్తుకు తెస్తుంది. కాస్త చేతి మీద రుద్దుకుని, బట్టల మీద అంటించి చూశాం. అచ్చంగా మట్టి వాసనే! తలా రెండు సీసాలు కొనుక్కుని చార్మినార్ దగ్గరికి చేరుకున్నాం. చార్మినార్ చుట్టుపక్కల ఆమడ దూరంలో నిలుచున్నా వచ్చే అనుభూతిని మాటల్లో ఏం చెప్పగలం? ఎవరికి వారు ఆస్వాదిస్తే కానీ అర్థం కాదు. ఈ మధ్యనే చార్మినార్ రెండు అంతస్తుల వరకూ ఎక్కనిస్తున్నారనే సమాచారం తెలిసింది. కానీ, ఆదివారం కావడంతో రద్దీ వల్ల పైకి ఎక్కలేకపోయాం. అక్కడే రెండు ఫొటోలు దిగి, భాగ్యలక్ష్మి అమ్మవారికి బయటినుంచే దండం పెట్టుకుని.. భిన్న మతాల సంస్కృతులను మరోసారి మదిలో పదిలపరచుకొని.. తృప్తిగా ఇంటికి బయలుదేరాం. అక్కడ దొరకని వస్తువు లేదు. కొంటామా, లేదా? అన్న విషయం పక్కన పెడితే.. చూస్తుంటేనే కన్నుల పండువగా అనిపించింది. పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో ఉండే ఏసీ చల్లదనాలకు బదులు చిరు చెమటలు, ఫిక్స్‌డ్ రేట్లకు బదులు సరదా బేరసారాలు.. నేల టికెట్ ధరలకే నచ్చిన వస్తువు సొంతం చేసుకోవచ్చు.

# కాశీలో ఇన్ని వెరైటీల ఫుడ్స్ దొరుకుతాయన్న సంగతి తెలుసా



అన్నపూర్ణ కొలువుదీరిన కాశీపురిలో అడుగడుగునా అద్భుతమైన రుచులు పలకరిస్తాయి. దూధ్ గల్లీలో శుద్ధమైన పాలకోవా.. 'కాస్త తినిపోవా' అంటూ ఊరిస్తుంది. ఆ పక్కనే కచోరీ వీధిలో కరకరలాడే కచోరీలు ఓ పట్టు పట్టమంటూ కచేరీ చేస్తాయి. యాత్రికులకు గంగలో మునకేస్తే గానీ కాశీయాత్ర పరిపూర్ణం కాదు! భోజన ప్రియులకు ఇక్కడి వీధుల్లోని చిరుతిళ్లు రుచి చూస్తే గానీ బనారస్ పర్యటన పూర్తవదు. అనంత ఆధ్యాత్మిక రహస్యాలను తనలో ఇముడ్చుకున్న ఈ నిగూఢ నగరి ఘుమఘుమలు మీరూ ఆస్వాదించండి.

చాలామంది ముక్తి కోరుతూ కాశీకి వెళ్తారు. విశ్వనాథుడి దర్శనం కోసం కొందరు, విశాలాక్షి కటాక్షం ఆశించి మరికొందరు, భైరవుడి అభయం కోరుతూ ఇంకొందరు.. కాశీ మజిలీకి చేరుకుంటారు. ఈ నగరంలోని స్థానిక రుచులను తిని తరించాలనే లక్ష్యంతోనూ పర్యాటకులు వస్తుంటారు. పదేసి రోజులు ఉండి పుణ్యం సంపాదించడంతోపాటు.. పూటకో విందు పసందుగా ఆరగిస్తారు. శతాబ్దాల చరిత్ర ఉన్న వారణాసిలో



ఆధ్యాత్మిక విశేషాలతోపాటు సంప్రదాయ రుచులు కూడా బోలెడున్నాయి. తేనీరు మొదలుకొని పన్నీరు వరకు ఇక్కడ అన్నీ ప్రత్యేకమే! ఉష్ణోదక ప్రియులకు.. అదేనండి చాయ్ ఆరాధకులకు బనారస్‌ను మించిన చక్కటి చిక్కటి టీ డెస్టినేషన్ మరొకటి ఉండదేమో! వేడివేడిగా కాచిన మసాలా తేనీటి చుక్క కంఠాన్ని చేరగానే.. నీలకంఠుడిపై తేటగీతిలో ఓ శతకం ఆశువుగా చెప్పేయొచ్చు. అంత కిక్కిస్తుంది మరి! కార్పొరేట్ టీ దుకాణాలు ఊరూరా వెలిసి.. రకరకాల టీలు పెట్టిస్తున్నారనుకోండి! కానీ, తరతరాలుగా ఏకాక్షరి (టీ) సాధనలో తరించిన కాశీ వాసులు పెట్టిచ్చే తేనీరు జిహ్వకు తగలగానే 'ఓ కైకే చాయ్ బనారస్ వాలా.. ఖుల్ జాయె బంద్ అకల్‌కా తాళా' అని పాట అందుకుంటారు. టీ తాలూకు రుచి మరవకముందే దూధ్ గల్లీలోకి ప్రవేశిస్తారు పర్యాటకులు. అక్కడ మట్టికప్పుల్లో వేడివేడిగా ఉన్న బనారసీ మలాయీ 'ఆయియే ఆయియే..' అని ఆహ్వానిస్తుంది. ఆ రుచి చూసి పది అడుగులు వేసి వీధి మలుపు తిరుగుతుంటే మెలికలు తిరిగి, చక్కెర పాకంలో మునిగిన జిలేబీలు రక్కున ఆపేస్తాయి. ఆ తీపి ఒళ్లంతా చేరి మత్తులోకి జారుకునేలోపే.. కచోరీ గల్లీలోకి ప్రవేశిస్తాం! ఇంకేం ఘుమఘుమలు వెంటపడతాయి. బారులుగా తీరి ఉన్న దుకాణాల బయట కొలువుదీరిన చాట్ వెరైటీలు చటుక్కున పక్కకు లాగుతాయి. సబ్జీ కచోరీలు, చూరా మటర్, టమాటర్ చాట్, లాయియా చనా, బాటీ చోఖా.. రకరకాల చిరుతిళ్లు చూస్తూ చరచర నడిచి వెళ్లిపోగలరా! ఒక్కో వెరైటీ వివరాలు అడుగుతూ అన్నీ లాగించేస్తారు!

ఎక్కడివారికైనా..

దేశంలోని ఏ రాష్ట్రవాసి వారణాసికి వెళ్లినా తిండికి మాడాల్సిన అవసరం రాదు! శతాబ్దాల కిందటే దేశం నలుమూలల నుంచి కాశీకేగి అక్కడ స్థిరపడిన వారు కోకొల్లలు. ఎక్కడి వారు అక్కడి రుచులతో ఇక్కడ హోటళ్లు నడుపుతున్నారు. నగరంలో నాలుగు వీధులు తిరిగితే రెండు చోట్లయినా 'తెలుగు భోజనం తయారు' అనే బోర్డు కనిపిస్తుంది. తమిళులకు చోళనాడు రుచులు పంచడానికి అయ్యర్ హోటళ్లు సిద్ధంగా ఉంటాయి. కన్నడిగులకు కావేరీ తీర రుచులు, కేరళీయులకు కొబ్బరినూనె పాకాలు.. ఇలా కాశీలో ఎవరికి కావలసిన రుచులు వారికి దొరుకుతాయి. వేడివేడి దోశలు,



చల్లచల్లటి పెరుగు వడలు, ఊరించే పూరీలు, కాలక్షేపానికి అటుకులు.. దేశంలోని అన్ని వెరైటీలూ ఏ సమయంలో అయినా దొరికి పోతాయి. దీనికితోడు వివిధ రాష్ట్రాలకు చెందిన సత్రాల తలుపు తడితే మృష్టాన్న భోజనం ఆ క్షణంలోనే ప్రాప్తిస్తుంది. ఇన్ని రుచులు చూసిన తర్వాత అలా నాలుగు అడుగులు వేసి బంగాలీ టోలా మీదుగా వంగవాసుల నివాసాలు చూస్తూ ఒక కలకత్తా మీఠా పాన్ దవడ కిందకు జొప్పిస్తే.. జఠరాగ్ని ఉత్తేజితం అవుతుంది. సాయంత్రానికి మళ్లీ ఆత్మారాముడు ఆవురావురు మనడం ఖాయం. రుచులపై మరో దండయాత్రకు సిద్ధం!




# భైరవం క్షేత్రపాలం

మోక్షపురి కాశి క్షేత్ర పాలకుడు కాలభైరవుడు. సాక్షాత్తూ విశ్వనాథుడి రాచనగరి అష్టదిశల్లో భైరవస్వామి కొలువుదీరాడు. అదే తరహాలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి గ్రామానికి ఎనిమిది దిక్కుల్లో అష్టభైరవులు కొలువై ఉన్నారు. వీరు నిరంతరం గ్రామాన్ని రక్షిస్తుంటారని నమ్మకం. అయితే, ఏడు భైరవ విగ్రహాలు కాలగమనంలో కనుమరుగయ్యాయి. ఎనిమిదో మూర్తి ఇస్సన్నపల్లిలోని శ్రీకాలభైరవుడు. స్వామి వెలసిన ఈ క్షేత్రం దక్షిణకాశిగా విరాజిల్లుతున్నది. ఆ క్షేత్ర వివరాలు, అక్కడ కొలువై ఉన్న భైరవుడి విశేషాలు ఇవి..

పరమశివుడి రౌద్ర స్వరూపమే కాలభైరవుడు. ఆ స్వామిని నమ్మి పూజించిన వారిని దక్షతతో రక్షిస్తుంటాడు. ఇస్సన్నపల్లిలో భైరవుడు సిందూరమూర్తిగా కనిపిస్తాడు.

తొమ్మిది అడుగుల మూలమూర్తి దర్శనంతో సమస్త గ్రహదోషాలూ తొలగిపోతాయని భక్తుల నమ్మకం. దిగంబర రూపంలో కొలువై ఉన్న స్వామి ఉగ్రత్వాన్ని తగ్గించడానికి నిత్యం సిందూరం అద్దుతారు. చతుర్భుజాలతో, కోరమీసంతో, వెండికన్నులతో దండిగా వరాలు కురిపిస్తాడు భైరవుడు. స్వామిని దర్శించుకున్న తర్వాత భక్తులు ఆలయ ప్రాంగణంలోనే శివాలయాన్ని సందర్శిస్తారు. అంతకుముందు గుడి ప్రాంగణంలోని కోనేరుకు ఎనిమిది ప్రదక్షిణలు చేసి అందులో పుణ్యస్నానం ఆచరిస్తారు. కాలభైరవుడి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివస్తారు. ఏటా కార్తిక కృష్ణ అష్టమి సందర్భంగా ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఐదురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు వేలాదిగా భక్తులు వస్తారు. మార్గశిర కృష్ణ అష్టమి సందర్భంగానూ కాలభైరవుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. ప్రతి మంగళవారం కూడా స్వామివారికి ప్రత్యేక సేవలు నిర్వహిస్తారు.





# పోషించే తల్లి పోచమ్మ

జనులందరినీ పోషించే అమ్మ పోచమ్మ. తెలంగాణలో పల్లెపల్లెలో పోచమ్మ గ్రామదేవతగా కొలువుదీరింది. పోచమ్మనే పోశమ్మ, నల్ల పోచమ్మ, పోసెమ్మ అని పిలుస్తారు. పిల్లలకు తట్టు పోయడం అంటే శరీరంపై స్ఫోటకం పొక్కులు ఏర్పడతాయి. పోచమ్మ తల్లి అనుగ్రహం లేకపోతే పిల్లలకు చిన్నమ్మవారు, పెద్దమ్మవారు వచ్చిందని భావిస్తూ ఉంటారు. పోచమ్మ పోసింది అని చెబుతారు. ఈ సమయంలో పిల్లలు చలిజ్వరంతో బాధపడుతూ ఉంటారు. పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి, అమ్మ అనుగ్రహంగా వేప కొమ్మలు తెచ్చి పిల్లల శరీరానికి రాస్తారు. గదిలో అంతటా వేపమండలు పరుస్తారు. శీతల జ్వరాన్ని నివారించే దేవత కాబట్టి పోచమ్మతల్లిని 'శీతల' అని కూడా పిలుస్తారు. శాక్తేయ సంప్రదాయంలో శీతలాదేవి ఉపాసన విశేషంగా కనిపిస్తుంది. ఆ ఆదిపరాశక్తిని పోచమ్మగా తమ ఇంటి దైవంగా, గ్రామదేవతగా పూజించుకుంటారు జానపదులు. నల్లపోచమ్మను పార్వతీదేవి అంశగా భావిస్తారు. అమ్మవారు నల్ల పోచమ్మగా ఆవిర్భవించిన వైనాన్ని పాటలరూపంలో తలచుకుంటారు. ఏటా ఆషాఢం, శ్రావణ మాసాల్లో పోచమ్మకు బోనాలు సమర్పిస్తుంటారు.





# డిసెంబర్ 4న వృషకర్మ

యువ సామ్రాట్ నాగ చైతన్య, విజనరీ ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండు మోస్ట్ ఎవైటెడ్ మైథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. ఎస్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభవాన్ని అందించబోతోంది. బాపినీడు ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాలను ఎవరూ టచ్ చేయని ఒక సరికొత్త నేపథ్యంలో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. తాజాగా 'వృషకర్మ' సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా డిసెంబర్ 4, 2026న థియేటర్లలో విడుదల కానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కార్తిక్ దండు డిఫరెంట్ విజన్‌తో పాటు ఎస్‌వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ క్రియేటివ్ ఫోర్సెస్ 'వృషకర్మ' కోసం కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పటికే సినిమా స్ట్రైకింగ్ గ్లింప్స్, బిహైండ్ ది సీన్స్ వీడియోలు విడుదలై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని పెంచాయి. వైవిధ్యమైన, ఛాలెంజింగ్ సబ్జెక్టుల తో వస్తున్న నాగచైతన్య 'వృషకర్మ'లో డిఫరెంట్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆయన మ్యాసివ్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. ఇప్పటికే తనకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేశారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనున్నారు.

# సెప్టెంబర్ 24న ది ప్యారడైజ్ రిలీజ్



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న విడుదల కానుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఈ సినిమా ప్రీమియర్లు సెప్టెంబర్ 23న జరగనున్నాయి. ఈ చిత్ర నిర్మాణ పనులు పూర్తిగా పూర్తయ్యాయి. పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా జోరుగా సాగుతున్నాయి. నాని రగ్గడ్ పీరియడ్ లుక్‌లో కనిపిస్తున్నారు. పొడవాటి జడలు, ఒత్తైన గడ్డం, రఫ్ అండ్ డార్క్ కాస్ట్యూమ్‌లో ఆయన లుక్ ఆకట్టుకుంటోంది. చేతిలో భారీ తుపాకీ పట్టుకుని, ఇంటెన్స్ చూపుతో ముందుకు చూస్తున్నారు. నోట్లో జడలు ఉండటం ఆయన క్యారెక్టర్‌లోని రా అండ్ ఎర్తీ అప్పియరెన్స్‌కు మరో లేయర్‌ను యాడ్ చేస్తోంది. ఇప్పటికే ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఈ సినిమా జోరు కనిపిస్తోంది. నార్త్ అమెరికా బుకింగ్స్ నిన్న ప్రారంభం కాగా, టికెట్ సేల్స్ ద్వారా సినిమా ఇప్పటికే 150ఖ డాలర్లను దాటింది. ఈ స్ట్రాంగ్ రెస్పాన్స్‌తో 'ది ప్యారడైజ్' భారీ ఓపెనింగ్ సాధిస్తుందనే అంచనాలు పెరుగుతున్నాయి.

# 'జై గౌరీపుత్ర గణేశా' ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ

శ్రీ వాత్సల్య ఆడియో అండ్ వీడియో ఇల్లస్ట్రేషన్స్ పతాకంపై రూపొ ందిన తొలి చిత్రం 'జై గౌరీపుత్ర గణేశా' ఆడియో, ట్రైలర్ విడుదల వేడుక హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం చాంబర్ ప్రీవ్యూ హాల్‌లో ఘన ంగా జరిగింది. చిత్ర రచయిత, దర్శకుడు, నిర్మాత స్వామి శ్రీవాత్సల్య ధర్మ వీర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ, రాజకీయ, ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొన్నారు. నేటి విద్యా విధానంలో విద్యార్థులపై పెరుగుతున్న తీవ్రమైన ఒత్తిడి, దాని కారణంగా ఎదురవుతున్న మానసిక సమస్యలు, ఆత్మహత్యల నివారణను ప్రధాన ఇతివృత్తంగా చేసుకుని 'జై గౌరీపుత్ర గణేశా' చిత్రాన్ని రూపొందిం చారు. క్లాస్‌రూమ్‌లు, హోమ్‌వర్క్‌లు, మార్కుల పోటీతో పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం దెబ్బతింటున్న పరిస్థితుల్లో.. భారతీయ వైదిక జీవన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, కుటుంబ విలువల ద్వారా మానవ సంబంధాలను, ఉన్నత వ్యక్తిత్వాన్ని ఎలా పెంపొందించుకోవచ్చో హేతుబద్ధంగా చూపించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.



# సరికొత్తగా అడుగులేస్తోన్న న్యూ జీ5




ప్రేక్షకులకు అందుబాటులో ఉన్న వినోద సాధనాలు మునుపెన్నడూ లేనంతగా పెరుగుతున్న ఈ తరుణంలో, ప్రముఖ ఓటీటీ దిగ్గజం జీ5 సరికొత్తగా అడుగులేస్తోంది. తన కంటెంట్ పరిధిని మరింతగా విస్తరిస్తూ, ప్లాట్‌ఫారమ్‌లో అత్యంత కీలకమైన, విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తోంది. మొబైల్, కనెక్టెడ్ టీవీ వినియోగదారుల కోసం అత్యాధునిక ఏఐ ఆధారిత పర్సనలైజేషన్, ఆకర్షణీయమైన విజువల్ నావిగేషన్, స్లాట్-రహిత క్రాస్-స్క్రీన్ అనుభవాలతో ప్లాట్‌ఫారమ్‌ను అప్‌గ్రేడ్ చేసింది. భారతీయ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ కొత్త జీ5.. ఐదు విభిన్న విభాగాలతో (ప్రీమియం ఎంటర్‌టైన్‌మెంట్, ఫ్రీ 5, కిడ్జ్, టీవీ, స్పోర్ట్స్) వినోదాన్ని వెతకడాన్ని మరింత సులభంగా, లీనమయ్యేలా మార్చింది. మొబైల్ నుంచి పెద్ద తెర (టీవీ)కి మారినప్పుడు ఎలాంటి అంతరాయం లేకుండా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. సబ్‌స్క్రిప్షన్లు, ప్లేబ్యాక్, యాక్సెస్, పరికరాలకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు నెక్స్ట్-జనరేషన్ ఏఐ ఆధారిత కస్టమర్ అసిస్టెంట్ ఫీచర్‌ను పరిచయం చేసింది. ఇటీవలే ప్రతిష్ఠాత్మక ఫిఫా వరల్డ్ కప్ 2026 మరియు 2030 క్రీడా హక్కులను దక్కించుకున్న జీ5, ఏడు భాషల్లో తన కంటెంట్‌ను లాంచ్ చేసింది. దీనికి కొనసాగింపుగా, పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్, లయన్స్‌గేట్ ప్లేలతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుని, హాలీవుడ్ ప్రముఖులు నటించిన గ్లోబల్ సినిమాలను డిజిటల్ ప్రీమియర్‌గా భారతీయ ప్రేక్షకులకు అందిస్తోంది.

# "ఐ బొమ్మ" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్



బానోత్ పవన్, గౌతమ్, నర్మద, సతీష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "ఐ బొమ్మ". ఈ చిత్రాన్ని శ్రీ మల్లన్న క్రియేషన్స్ బ్యానర్ పై కురువ జమన్న నిర్మిస్తున్నారు. విజయ్ రఘునాథభట్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా త్వరలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ఐ బొమ్మ" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా వచ్చిన నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ – "ఐ బొమ్మ" సినిమా ట్రైలర్ బాగుంది. సమాజంలో జరుగుతున్నదే కథగా చూపించారు అన్నారు. అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ రాజా మాట్లాడుతూ మంచి టాలెంట్ ఉన్న యువ దర్శకుడు విజయ్. ఐ బొమ్మ సినిమా ట్రైలర్ బాగుంది. ఈ సినిమా విజయ్ తో పాటు టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలి. అన్నారు. మూవీ ప్రొడ్యూసర్ కురువ జమన్న మాట్లాడుతూ – మా వృత్తి వ్యవసాయం. సినిమాల మీద ఇష్టంతో చిత్ర నిర్మాణంలోకి వచ్చాను. దర్శకుడు విజయ్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఈ కథను ప్రేక్షకులు ఆసక్తిగా చూస్తారనే నమ్మకం ఉంది అన్నారు డైరెక్టర్ విజయ్ రఘునాథభట్ల మాట్లాడుతూ – గతేడాది అంతా ఐ బొమ్మ గురించే న్యూస్ వైరల్ అయ్యింది. మనలో చాలా మంది ఐ బొమ్మ పైరసీ సినిమాలు చూసే ఉంటారు. ఈ సైట్ ఇప్పుడు లేదు కానీ అసలు ఆ సైట్ ప్రారంభించడం వెనక, నిర్వహించడం వెనక ఏం జరిగింది అనేది అందరికీ ఆసక్తికరమే. జీవితంలో కొన్ని సంఘర్షణలకు లోనైన ఓ వ్యక్తి సమాజానికి వ్యతిరేకంగా ఎలా అడుగువేశాడు. అతన్ని ఈ వ్యవస్థ ఎలా పట్టుకుంది. అతని ఆలోచన వెనక ఏం జరిగింది అనే అంశాలతో ఈ సినిమా రూపొందించాం. ఓవర్ ది నైట్ స్క్రిప్ట్ కంప్లీట్ చేసి 15 రోజుల్లో షూటింగ్ కంప్లీట్ చేశాం. త్వరలోనే ఈ చిత్రాన్ని రిలీజ్ కు తీసుకురాబోతున్నాం అన్నారు. నటుడు బానోతు పవన్ మాట్లాడుతూ – చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం ఎంతో ప్రయత్నించాను. ఏదైనా లీడ్ రోల్ చేస్తేనే మనకు గుర్తింపు వస్తుందని అనుకున్నాను. అలాంటి టైమ్ లో డైరెక్టర్ విజయ్ ఈ చిత్రంలో లీడ్ రోల్ చేసే అవకాశం కల్పించారు. మా మూవీ మంచి ఇంట్రెస్టింగ్ కంటెంట్ తో మీ ముందుకు రాబోతోంది అన్నారు.

CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889